VISALA ANDHRA VIJAYAWADA Phone No. 346

4 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం. H-203

విశాలాంధ్ర

విజయవాడ] 29-1-1964 • బుధవారం [సంపుటి 13 సంచిక 301

సినీనట, గాయక సమ్మేళనతో
కళాప్రకాశ నాట్యమండలి (రిజిష్టర్డు) మద్రాసువారిచే
చింతామణి, సతీసక్కుబాయి, బాలనాగమ్మ
నటీనటవర్గము: మాధవపెద్ది, సీతాపురం, కె. వి. యస్. శర్మ, చదలవాడ, నల్లరామమూర్తి, రామకోటి, కొండలరావు, రాధారాణి, షహిదా, గంగారత్నం, పార్వతి.
వివరములకు:
కొర్లగంటి సత్యనారాయణ, కైహిందు ప్రెస్, విజయవాడ-2
లేక: చదలవాడ కుటుంబరావు, 17, నందనమ్ ఎక్స్టెన్షన్, మద్రాసు-28

మీకిష్టమైన నూనెలోనానబెట్టుడు
కాష్మీర్-కుసుం
తేజమునను పెరిగించును. అకాలనెరసమూనుము.
చెరుము ఉపద్రవములకు
సాంటులక్స్ మరలామరు
చెరుము అపాయములకు
"కొరిది" తీక్ష్ణమైనకుదువత్తులుసువాసనలు
సంజీవగాడు వంధ్యత్వాదీ & అపూర్వ ఔషధములు
మా స్టాకిస్టులుగా వుండుట మీకిష్టమేనా?

జాతీయ ప్రణాళికలకు అనుగుణమైన విద్యావిధానసాధన

గుంటూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ 29వ మహాసభ విధాన ప్రకటన

పదేండ్ల వ్యవధిలో సమగ్ర నిరాయుధీకరణకై ఒప్పందం

12వ 'పగ్వాష్' వార్షిక మహాసభలో అణుశక్తి కమిషన్ అధ్యక్షుడు డా. భాభా సూచన

ఉదయపూర్, జనవరి 27

కొత్తగా స్వాతంత్ర్యం పొంది పునరుజ్జీవనం పొందుతున్న దేశాలకూ, చిన్న దేశాలకూ అణ్వస్త్రాల వ్యాప్తిని నిరోధించేందుకు సమగ్ర, సాధారణ నిరాయుధీకరణపై అణ్వస్త్రాలు కలిగిన అగ్ర రాజ్యాల మధ్య ఒప్పందం కుదరడానికి పదేండ్ల వ్యవధి ఇవ్వాలని అణుశక్తి కమిషన్ అధ్యక్షుడు డా॥ హెచ్. జె. భాభా నేడిక్కడ సూచించారు.

నేడిక్కడ ప్రారంభమైన విజ్ఞానశాస్త్రం, ప్రమంత వ్యవహారాల 12వ పగ్వాష్ మహాసభ సందర్భంగా సాయంత్రం జరిగిన సమావేశంలో డా॥ భాభా "ప్రమంత భద్రతకై పైవిశక్తిని విస్తృతంగా వ్యాప్తిచేసినందువల్ల కలిగే ప్రభావమూ, సంరక్షణ సమస్యలు"పై తయారు చేసిన పత్రంలో ఈ సూచన చేశారు.

డా॥ భాభా నేటిరాత్రి ఒక పత్రికావిలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, అణ్వస్త్రాసాంకేతిక విజ్ఞాన శాస్త్రంలో ఇరవై దేశాలు ఏవీ పురోగమించకుండా నిరోధించేందుకు అగ్రరాజ్యాలు రెండూ అచ్చితమైన తర్కాన్ని తీసుకోవాలని సూచించారు.

అణ్వస్త్రాలు కలిగిన రాజ్యాలమధ్య అంగీకారం కుదిరేందుకు తాను ఎలాంటి నిర్దిష్ట తర్కాలను ప్రతిపాదించలేదని ఆయన పేర్కొన్నారు.

మహాసభ ఈ ఉదయం లాంఛనంగా ప్రారంభమైన నిదవ నిరాయుధీకరణ, ఆర్థికాభివృద్ధి, అంతరిక్షాన్ని వైప్రైనికం చేయడం మొదలైన సమస్యలకు సంబంధించి ఉదయం జరుగబోయే సమావేశంలో రెండూ, సాయంత్రం సమావేశంలో రెండు పత్రాలు వర్షించబడ్డాయి.

మసచుసెట్స్ టెక్నాలజీసంస్థ ప్రొఫెసర్ పి. టి. హెడ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, మధ్య యూరప్‌లో రాజకీయ పరిష్కారం జరిగితే, ప్రాచ్య-పశ్చిమ దేశాలమధ్య నిరాయుధీకరణపై ఒక నిర్ణయం జరగడానికి అది కీలకాంశంగా తోడ్పడుతుందని చెప్పారు.

నిరాయుధీకరణ సమస్యపై మరికొంత అభివృద్ధి సాధించడానికి అనువైన వాతావరణం సృష్టించేందుకు ప్రాచ్య పశ్చిమ రాజ్యాలు మరికొంత సహనం వహించవలసి వున్నదని ఆయన నొక్కిచెప్పారు.

బర్మాలో సైనిక వ్యయాన్ని తగ్గించుకోడానికి, అణ్వస్త్రాల తయారీని నుదిందడానికి అమెరికా, సోవియట్‌రష్యాలు చేసిన నిర్ణయాలను ప్రొఫెసర్ ఫెల్ట్ ప్రశంసించారు.

విజ్ఞానశాస్త్రవేత్త యం. డి. మిల్లాన్ షికోవ్ "నిరాయుధీకరణ, భద్రత, ఆర్థికాభివృద్ధి సమస్యలపై తయారుచేసిన పత్రాన్ని తరువారు.

గత సంవత్సరం మాస్కోలో జరిగిన అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధ ఒప్పందం నిరాయుధీకరణ పాదనకు మొదటి మెట్టు అని ఆయన పేర్కొన్నారు.

ప్రాదేశిక వివాదాల వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలను పరిష్కరించుకోవడంలో బలప్రయోగాన్ని విసర్జించాలని ప్రధాని కృశ్చేవ్ చేసిన ప్రతిపాదనకు విస్తృతంగా మద్దతు లభించినట్లు తాను భావిస్తున్నానన్నారు. సోవియట్ రష్యా, పైనిక, వ్యయాన్ని తగ్గించుకొన్నదని, ఇంకా తగ్గించుకోవచ్చని ఆయన అన్నారు. విదేశీ పైనిక కేంద్రాలను రద్దు చేయడం, అణ్వాయుధాల వ్యాప్తిని నిరోధించడం మొదలుగాగల తర్కల ద్వారా నిరాయుధీకరణ సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు.

ఈ నాడు అత్యంత ప్రధానమైన, కీలకమైన సమస్య సంపూర్ణ సమగ్రనిరాయుధీకరణ సాధించడమేనని, చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా అన్ని దేశాలూ ఇది తప్పనిసరి అవసరమని, అందువల్ల యావత్తు ప్రపంచంతోనూ ప్రజల ఆర్థిక, జీవన ప్రమాణాలను పెంచడానికి తగిన వనరులు లభిస్తాయని మిల్లాన్ షికోవ్ వక్కాణించారు.

సాయంత్రం జరిగిన సమావేశానికి కాలిఫోర్నియా టెక్నాలజీ సంస్థ ప్రొఫెసర్ హారిసన్ బ్రౌన్ అధ్యక్షత వహించారు.

భారతీయ పగ్వాష్ మహాసభ కన్వీనర్ ప్రొఫెసర్ విక్రమ్‌కూడా మాట్లాడారు.

వర్కింగ్ గ్రూపులు బుధవారాలపాటు ఈ విషయంపై చర్చలు సాగిస్తాయి.

అయ రోజులపాటు జరిగే ఈ మహాసభను డా॥ భాభా ప్రారంభించారు, వివిధ దేశాల అధిపతుల, ప్రభుత్వాలనుండి వచ్చిన సందేశాలు చదువబడ్డాయి. భారతదేశంలో పగ్వాష్‌మహాసభ జరగడం ఇదే మొదటిసారి. 1958 లో ఈ మహాసభను భారతదేశంలో జరపవలసిందిగా ప్రధాని నెహ్రూ ఆహ్వానించి ఉన్నారుగాని అప్పట్లో సూయెజ్ కాలువపై చెలరేగిన సంక్షోభం వల్ల ఇక్కడ జరపడానికి వీల్లేకపోయింది.

నవీనయుద్ధంతల్లో మానవాళికి జరిగే అనర్థాలను వివరించడానికి శాస్త్రవేత్తలతో ఒక కమిటీ యేర్పాటు కావాలని 1954 ప్రారంభంలోనే ప్రధాని నెహ్రూ సూచించారు. ప్రసిద్ధ బ్రిటిష్ తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ ఈ సూచనను స్వీకరించి, ఇప్పుడు పగ్వాష్ ఉద్యమం పేరుతో నిలువబడే ఈ ఉద్యమాన్ని ప్రారంభించారు.

1957 లో, కెనాడాలోని పగ్వాష్ గ్రామంలో మొట్టమొదటిమహాసభ జరగడంవల్ల ఈ ఉద్యమానికి పగ్వాష్ ఉద్యమం అని నామకరణం చేయబడింది.

కన్వీనర్ డా॥ కరణ్‌సింగ్ నేడిక్కడ జరిపిన పత్రికా విలేకరుల గోష్ఠిలో అయనతోపాటు, అమెరికా, సోవియట్ రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, పోలాండ్ కెకోస్లావేకియా ప్రతినిధులుకూడా ఉన్నారు.

అమెరికా జాతీయ విజ్ఞాన శాస్త్రాల అకాడెమీ విజ్ఞాంగ కార్యదర్శి ప్రొ॥ హెచ్ హారిసన్ బ్రౌన్ అమెరికా మాజీఅధ్యక్షుడు కెనెడీ సందేశాన్ని చదివారు. సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌కూడా సందేశంపంపినట్లుసోవియట్ విజ్ఞానశాస్త్రాల అకాడెమీ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ మిల్లాన్‌షికోవ్ తెలియజేశారు.

డా. భాభా అధ్యక్షులుగా గల అహ్వాన సంఘంలో ప్రొఫెసరు డి. యస్. కొఠారి, ప్రొఫెసర్ పి. సి. మహలనోబిస్, డా. కరణ్‌సింగ్, డా. యస్. హుస్సేన్ జహీర్‌లు సభ్యులుగా ఉన్నారు.

కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితి

శ్రీనగర్, జనవరి 27

శ్రీనగర్‌లో పరిస్థితి నేడు ప్రశాంతంగా వుంది. పికెట్ లైన్స్‌లో సాధారణస్థితి తిరిగిరావడం ప్రారంభమైనట్లు నగరంలోను, ఇతరచోట్ల తెలుస్తున్నాయి.

అరెస్టుచేయబడిన ఒక వ్యక్తిని విడుదల చేయాలని కోరుతూ 100 మంది పూరేగింపు లేవదీశారు. ఇది నిషేధాజ్ఞలను ఉల్లంఘించడమే కాగలదని మెజిస్ట్రేటు ప్రదర్శకులకు హెచ్చరించారు. అంతట ప్రదర్శకులు చెదిరిపోయారు. ఇది మినహా వేరే ఎట్టి సంఘటన జరుగలేదని జిల్లా మెజిస్ట్రేటు చెప్పారు.

శ్రీనగర్, అనంతనాగ్, సోపోర్‌లలో పరిస్థితులు ప్రశాంతంగానే ఉన్నాయని అన్నారు.

ఇంకా ఎక్కువమందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు.

సోషలిజంపట్ల విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలని ఉద్ఘాటన

గుంటూరు, జనవరి 27

జాతీయ ప్రణాళికలకు అనుగుణమైన విద్యా విధానంకోసం పోరాడాలని విద్యార్థి ఫెడరేషన్ 29వ మహాసభ ఆమోదించిన విధాన ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రపంచ శాంతికి, కులవిధాన నిర్మూలనకూ పోరాడటం, అభిన విదేశాంగ విధానాన్ని, ప్రజాకాంక్ష విధానాన్ని, దేశసమైక్యతను రక్షించుకొనేందుకై అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా పోరాడటం, విద్యా సంస్కరణలకై పాటుపడటం, స్వయం సహాయ, సహాయ ఉద్యమాన్ని నిర్మించడం అనే కార్యక్రమంపై విద్యార్థులకొన్ని విస్తృత ప్రాతిపదికపై సమీకరించాలని కూడా అందులో వివరించారు

విధాన ప్రకటనలో ఇలావుంది:

స్వేచ్ఛా, సౌభాగ్యాలతో వెలసిల్లే భారతదేశాన్ని నిర్మించే వుద్దేశంతో యావద్భారత విద్యార్థి లోకము స్వాతంత్ర్య పోరాటంలో మహోజ్వలమైన పాత్ర నిర్వహించింది.

స్వాతంత్ర్యము పొంది నేటికి 18సంవత్సరాలయింది. ఈ కాలంలో దేశం అనేక ఆటుపోటుల గుండా ప్రయాణం సాగించింది. ప్రభుత్వ పక్షమైన కాంగ్రెసు ప్రజాస్వామ్య సోషలిస్టు లక్ష్యాన్ని దేశము ముందుంచింది.

విద్యార్థులు సక్రమంగా ఈ స్థితిలో జీవించలేరు. జాతీయ జీవనములో జరుగుతున్న మార్పులు వారి మనస్సులపైన జీవితాలపైన ఎంతగానో తమ ప్రభావాన్ని ప్రసరింపజేస్తాయి. ఇంకొకవిధంగా విద్యార్థులు యువకులు గావటము, అభ్యుదయాన్ని కాంక్షించేవారు కావటములవలన జాతీయాభివృద్ధిలో ప్రముఖ పాత్ర నిర్వహించగలరు.

అందుచేత విద్యార్థిసంఘాలు ప్రత్యేకమైన తమ కోర్కెలనేగాకుండా జాతీయావసరాలను గూడా తమ దృష్టినందుంచుకోవాలి. సంపు

(మిగతా 4 వ పేజీలో)

నాగపూర్ ఫ్యాక్టరీలో కార్మికుల సమ్మె

11 మంది అరెస్టు

నాగపూర్, జనవరి 27

ఇక్కడికి సమీపంలోని కాట్పీవద్దగల ఫ్యాక్టరీముందు పికెటింగు జరుపుతున్న కార్మికులలో 11 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ఈ ఫ్యాక్టరీ కాంట్రాక్టరు కొంతమంది కార్మికులను అక్రమంగా తొలగించినందుకు నిరసనగా 4 వందల మందికి పైగా ఈ ఫ్యాక్టరీ కార్మికులు సమ్మె కొనసాగిస్తున్నారు

ఈ సందర్భంలో ఫ్యాక్టరీలోనికి వెళ్ళదలచిన పోటీ కార్మికులను నిరోధిస్తూ వీరు పికెటింగ్ చేస్తున్నారు.

వీరు పనిలోకి రాకపోయినా ఫ్యాక్టరీ కార్యక్రమం యథా విధిగానే జరుగుతున్నట్లు కార్మికులు రాళ్ళు రువ్విన పలితంగా ఒక సబ్ ఇన్‌స్పెక్టరుతో సహా పోలీసులు గాయపడినట్లు పోలీసు అధికారులు చెప్పుతున్నారు.

విద్యార్థి యూనియన్ల, నిరసన సమ్మెను జయప్రదం చేయండి

29 వ ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ మహాసభవిజ్ఞప్తి

గుంటూరు, జనవరి 27

ఆంధ్ర విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల విద్యార్థి యూనియన్లు ఈనెల 29 వ తేదీన తమ కోర్కెల సాధనకు నిరసన సమ్మెచేయాలని ప్రకటించిన నిర్ణయాన్ని బలపరుస్తూ నేడిక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ 29 వ మహాసభ తీర్మానించింది.

ఈ నిరసనసమ్మె ముఖ్యఉద్దేశ్యం, విద్యార్థి మోలిలాపులకు, విద్యార్థి తల్లిదండ్రులకు, టీచర్ సర్వులకు, విద్యాధికారులకూ విద్యార్థి ఎన్నలయొక్క తీవ్రతను తెల్పడమే గనుక వ్యార్థులందరూ ఈ సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయవలసినదిగా మహాసభ కోరింది.

నిన్నటినుండి ఇక్కడ జరుగుతున్న 29 వ ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ మహాసభలు నేటిరాత్రితో జయప్రదంగా ముగిశాయి. రెండవ రోజు జరిగిన సభలో ఆంధ్రదేశంలోని నలుమూలలనుండి వచ్చిన 206 మంది విద్యార్థుల ప్రతినిధులు చర్చలలో పాల్గొని విద్యార్థి ఫెడరేషన్ భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ ప్రతినిధులలో 18 మంది విద్యార్థినులుకూడా వున్నారు. వీరేగాక మరో 30 మంది సౌహార్దప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ నూతన కార్యవర్గాన్ని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు: శ్రీ పి. రామారావు, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు యస్. సుధాకరరెడ్డి, ఎ. అప్పారావు:

ప్రధానకార్యదర్శి: శ్రీ కొల్లి నాగేశ్వరరావు, కార్యదర్శులు: శ్రీయుతులు మానం ఆంజనేయులు, డి. వి. కె. రామారావు, కోశాధికారి, కుమారి కనపర్తి జ్యోత్స్న: వీరుగాక మరో 18 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

హైస్కూళ్ళలోకూడా విద్యార్థి ఫెడరేషన్ను నిర్మించడానికి ఈ మహాసభలో కార్యక్రమం తీసుకున్నారు.

అస్వస్థతనుండి కోలుకొన్న ప్రధాని నెహ్రూ తన భవనంలోని హాలులో తిరుగుతున్న దృశ్యం.

ప్రముఖుల సందేశాలు

కేంద్ర విద్యాశాఖమంత్రి శ్రీ యం.సి. చాగ్లా, ఆంధ్రప్రదేశ్ శాసనసభాధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డిగార్లు మహాసభ దిగ్విజయాన్ని ఆకాంక్షిస్తూ సందేశాలు పంపారు. (మహాసభకు ప్రముఖుల పంపిన సందేశాలను కొన్నింటిని నిన్న ప్రకటించాం. సం.)

తీర్మానాలు

ఆంధ్రప్రదేశ్‌లోని మూడు విశ్వవిద్యాలయాలను సమైక్య పర్యవేక్షణద్వారా విద్యార్థులకు కలుగుతున్న ఇబ్బందులను అసౌకర్యాలను తీర్చాలని. దీనికిగాను ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్ర విశ్వ విద్యాలయంగా చేసి రాష్ట్రంలో మిగిలిన విశ్వ విద్యాలయాలను రెసిడెన్షియల్ విశ్వవిద్యాలయాలుగా ప్రకటించాలని ఈ మహాసభ తీర్మానించింది.

అలాగే నాగార్జున, కాకతీయ విశ్వవిద్యాలయాలు రెండింటినీ వెంటనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయవలసిందిగాను వీటిని కూడా రెసిడెన్షియల్ విశ్వవిద్యాలయాలుగా చేయాలని మహాసభ విజ్ఞప్తిచేసింది.

మాతృభాషలో విద్యాబోధన

విశ్వవిద్యాలయ స్థాయిలో మాతృభాషతో విద్యాబోధన చేయాలని పదేపదే పునరుద్ఘాటిస్తున్నప్పటికీ విద్యాధికారులు విద్యార్థులకోర్కెకు పెడచెవిని పెడుతున్నారని, విద్యాధికారులు ఈ దృష్టిని విడనాడి ప్రాంతీయ భాషలో విద్యాబోధన ప్రారంభించేందుకు తక్షణకర్తవ్యం తీసు

(మిగతా 4 వ పేజీలో)

బ్యాంకుల జాతీయకరణకు మహోద్యమ

ముఖ్యమంత్రిడిమాండ్

జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలసభలో ప్రసంగం

సాంగ్లి, జనవరి 27

బ్యాంకులను, ఎగుమతి, దిగుమతి వ్యాపారాన్ని జాతీయం చేయాలని మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ చేస్తున్న డిమాండ్లను తాను పూర్తిగా బలపరుస్తున్నానని. అటువంటి "అభివృద్ధికర సంస్కరణలు" వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి వి. పి. నాయక్ అన్నారు.

సంగ్లి జిల్లాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రజాస్వామ్యం, సోషలిజంపై తుది నిర్ణయం చేసిన తీర్మానంపై ఆయన ప్రసంగిస్తూ వ్యవసాయ ఉత్పత్తి పెరగాలన్న పెట్టుబడి రూపంలోను, ఇతర విధాలుగాను ఉత్పత్తి దారులకి ప్రోత్సాహ మివ్వాలని ఆయన అన్నారు. రైతుపనే శ్రమకు తగినవలంపాడ ముట్టచెప్పాలని శ్రీ నాయక్ అన్నారు.

ఎగుమతి దిగుమతి వ్యాపారాన్ని జాతీయం అవడం వల్ల పెద్ద లాభాలు గుంజుతున్న వేద్య దళారీలను తొలగించ వచ్చునని మనవిచేస్తూ సామాన్యజనానికి నిత్యావసర వస్తువులను తొకదరలకు లభ్యమయ్యే అవకాశాన్ని కల్గించవచ్చునని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్యం, సోషలిజం పై కాంగ్రెసు ఆమోదించిన తీర్మానాన్ని ఎటువంటి జాప్యం లేకుండ తక్షణం అమలుపరచాలని, అనవసరమయితే పార్లమెంటు బయటనున్న దీన్ని వ్యతిరేకించేవారిని ఎదుర్కొని జనసామాన్యశక్తికి న్యాయం కలుగ చేయాలని ఆయన అన్నారు.

అమెరికా వైమానిక దళాధికారి పాకిస్తాన్‌లో త్వరలో పర్యటన

కరాచి, జనవరి 27

అమెరికా వైమానిక ఉప దళాధికారి జనరల్ విలియం మెలీ పాకిస్తాన్‌లో రెండురోజుల పర్యటనకుగాను గురువారంనాడు పాకిస్తాన్ వస్తున్నారు. పాకిస్తాన్ వైమానిక దళాధికారి అహ్వానంపై వీరు పాకిస్తాన్ వస్తున్నారు.

భద్రతాసంఘం సమావేశం

వచ్చే సోమవారంనాడు

బరాసు, జనవరి 27

కాశ్మీరు సమస్యపై తిరిగి చర్చప్రారంభించడానికి భద్రతాసంఘం వచ్చే సోమవారంనాడు సమావేశ మవవచ్చునని తెలుస్తూంది.

పాకిస్తాన్ కోరికపై గత సోమవారంనాడు భద్రతాసంఘం సమావేశ మయింది. ఆ తరువాత వాయిదావేసింది.

కంకిపాడు ఉపఎన్నిక ప్రచార ప్రారంభోత్సవం

జనవరి 31 వ తేదీన శ్రీ సుందరయ్య గారిచే

కంకిపాడు, జనవరి 27

కృష్ణాజిల్లా కంకిపాడు శాసనసభ ఉపఎన్నిక సందర్భంగా కమ్యూనిస్టుపార్టీ ప్రచార ప్రారంభోత్సవం జనవరి 31 వ తేదీన జరుగుతుంది. శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారు ఆ సభలో పార్టీ ప్రచారోద్యమానికి ప్రారంభోత్సవం జరుపుతారు. బహిరంగసభ రాత్రి 8-30 గంటలకు కంకిపాడులో జరుగుతుంది. సభానంతరం కొత్తదేశం వారిచే బుర్రకథ కార్యక్రమం ఉంటుంది.

ప్రాన్సుతో చాంగ్ ముతా తెగతెంపులు చేసుకోవటం

కైరో, జనవరి 28

ప్రజాచైనాను ప్రాన్సు గుర్తించటంవల్ల ఆదేశంతో గల సంబంధాలను తెగతెంపులు చేసుకోవాలన్న నిర్ణయాన్ని నిలుపుదల చేస్తూ అమెరికా కీలుబొమ్మ ప్రభుత్వమయిన చాంగ్-కై-షేక్ ముఠా నేడు ప్రకటించింది. దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకొన టానికి మాదుగా "మానుక అమిత్రత్వ"గా పేర్కొంటూ ప్రాన్సుప్రభుత్వానికి అత్యంతరం తెలిపింది.

విరమించుకున్నారు.

అయితే దీనికిగల కారణాలను యూథాంట్ వ్యాఖ్యానించదలచుకోలేదని బరాస ప్రతినిధి ఒకరు తెలియచేశారు.

రేపటినుండి యూథాంట్ ఆఫ్రికా పర్యటన ప్రారంభమవుతుంది.

యూథాంట్ భారత సందర్శన

న్యూయార్క్, జనవరి 27

బరాస ప్రధాన కార్యదర్శి యూథాంట్ ఫిబ్రవరి మాసంలో భారత దేశంలో పర్యటించవచ్చునని తెలుస్తున్నది.

భారత ప్రభుత్వ ఆహ్వానంపై ఈ పర్యటన జరుగుతుంది.

పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్, నేపాల్ దేశాల పర్యటనకు ఈ అవకాశాన్ని అయన వినియోగించుకోవచ్చునని కూడా తెలుస్తున్నది.

యూథాంట్ ఆఫ్రికా పర్యటన

లిబియా సందర్శన విరమణ

బరాస, జనవరి 27

బరాస ప్రధాన కార్యదర్శి యూథాంట్ తన ఆఫ్రికా పర్యటనలో లిబియా సందర్శనకు

అదనపుశిస్తు వసూలుకై నక్కలంపేటలో రెవిన్యూ అధికారుల విఫలయత్నం

రైతుల ఏకోన్ముఖ ప్రతిఘటన

విజయవాడ, జనవరి 28

కృష్ణాజిల్లా నందిగామ తహశీల్దారు ఈ నెల 24 వ తేదీన తమ సిబ్బందితో నక్కలంపేట వెళ్ళి అదనపుశిస్తుతోసహా మొత్తం శిస్తులను చెల్లించవలసినదిగాను, అట్లు చెల్లించనిచో అస్తులు జప్తుచేయింపి, వేలంవేయించెదమనీ గ్రామస్థులకు చెప్పి వెళ్ళినారు. మరునాడు రెవిన్యూయిన్‌స్పెక్టరు గ్రామాధికారులతోవచ్చి, పశువులను మేతకు పొలము వెళ్ళకుండా, మధ్యాహ్నం 3 గంటలవరకు వెట్టించే అవుచేయించినారు. అందుపై గ్రామస్థులు అధికశిస్తుకు తమ విరసనను తెలిపి, సర్వే నెంబరు, పట్టా నెంబరు, తరం నెంబరు, తరం రేటు, విస్తీర్ణం, నెస్సులు మొదలుగాగలవివరములతో తాము చెల్లించవలసినమొత్తంకిస్తులు తెల్పుతూ, దిమాండు నోటీసు తెచ్చి: పశువులైన పద్ధతితో పశువులను జప్తుచేసుకొని, అందుకు పరిష్కారకీడులిచ్చి పశువులను తోలుకెళ్ళమని అడిగినారు. ఎంతోకొంత, ఏవొక్కదినంనైనా వసూలు చేయవలసిన రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ విశ్వప్రయత్నం చేసినప్పటికీ రైతులందరూ ఏకోన్ముఖంగా అదికశిస్తును నిరసించుటవలన చేయునదితేక వచ్చినదారినే వెళ్ళిపోయారు.

"ట్యాంగనీకా ఘటనలకు కమ్యూనిస్టులు బాధ్యులు కారు"

ప్రభుత్వ ప్రకటన

పనాజీ, జనవరి 27

గత శనివారం జరిగిన ఘటనలకు కమ్యూనిస్టులు బాధ్యులనడానికి ఆధారాలు లేవని ట్యాంగనీకా ప్రభుత్వం నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నది.

అశాంతి పరిస్థితులను ఆధారంగా చేసుకొని ప్రచ్ఛన్నయుద్ధ వాతావరణాన్ని దేశంలో తెచ్చిపెట్టడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నారని ఆ ప్రకటనలో వుంది.

ట్యాంగనీకా తమ సరిహద్దు తీరమంతా కలదని. దీనివల్ల అంతర్జాతీయ సంబంధాలు విక్షమించడానికి, ప్రమాదకరంకాకి తరంగ కలగడానికి వీలులేదని ఆ ప్రకటనలో పేర్కొన్నది.

యూథాంట్ ఆఫ్రికా పర్యటన

లిబియా సందర్శన విరమణ

బరాస, జనవరి 27

బరాస ప్రధాన కార్యదర్శి యూథాంట్ తన ఆఫ్రికా పర్యటనలో లిబియా సందర్శనకు

సప్తమ నౌకాదళానికి చెందిన నౌకలు:

పాకిస్తాన్ రేవుల్లో ప్రవేశం నిరాకరణ?

"పాకిస్తాన్ టైమ్స్" కథనం

రావల్పిండి, జనవరి 27

అమెరికా సప్తమ నౌకాదళం వచ్చే మార్చి నెలలో హిందూ మహాసముద్రంలో జరపాలనుకున్న విన్యాసాల సందర్భంలో పాకిస్తాన్ ఓడరేవులైన చిటగాంగ్, కరాచి రేవులలోనికి అమెరికా నౌకలు రావటానికి పాకిస్తాన్ ప్రభుత్వం అనుమతి నిరాకరించ వచ్చునని పాకిస్తాన్ టైమ్సు పత్రిక నేడు ప్రకటించింది.

అధికారవర్గాలనుండి యింతవరకు అధికార ప్రకటన జరగనప్పటికీ, హిందూమహాసముద్రంలో అమెరికా సప్తమ నౌకాదళం ఉండటం విషయంలో లోగడ ప్రకటించిన విధానానికే పాకిస్తాన్ ప్రభుత్వం కట్టుబడిఉండే అవకాశాలు కనపడుతున్నాయని ఆ పత్రిక వ్రాసింది.

వాస్తవాలన్నీ తెలిసేంతవరకూ తాము ఒక నిర్ణయాన్ని చేయలేమనీ, వాస్తవాలు తెలిసిన తరువాత ఆ విన్యాసాలమూలకంగా యీ ప్రాంతంలో ఉద్రిక్తత సడలుతుందా లేక పరిస్థితులు మరింత అధ్వాన్నమౌతాయా అనే విషయం నిర్ణయిస్తామని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్, విదేశాంగమంత్రి శ్రీ భుట్టో గాక్లు తెలియజేశారు.

చిటగాంగ్, కరాచీ ఓడరేవులకు సహృద్భావసూచకంగా రావటానికి అనుమతించమని పాకిస్తాన్ ప్రభుత్వాన్ని అమెరికా ప్రభుత్వం కోరినట్టు డాన్ పత్రిక లో గత శనివారంనాడు వచ్చిన వార్త విషయమై విదేశాంగమంత్రి శ్రీభుట్టోను అడుగగా అధికారిత్యా తమకలాంటి సమాచారం అందలేదని తెలియజేశారు.

అయినప్పటికీ గత శనివారంనాడు అమెరికా రాయబారి. విదేశాంగమంత్రి శ్రీ భుట్టోను కలుసుకున్నప్పుడు యీ విషయం ప్రస్తావించి ఉండవచ్చునని పాకిసాన్ టైమ్సు పత్రిక తెలియజేసింది.

ఈ పరిస్థితులలో తలపెట్టిన ఈ విన్యాసాలు ప్రత్యేక వని, ప్రయోజనం ఉందని పాకిస్తాన్ ప్రభుత్వం తెలియజేయవచ్చునని, యితర అమెరికా నౌకలు ఈ మార్గంలో ప్రయాణంచేసేటప్పుడు సుహృద్భావ సూచకంగా తమ రేవులకు రావటానికి పాకిస్తాన్ ప్రభుత్వం అనుమతించవచ్చునని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తోంది.

పాకిస్తాన్ ఓడరేవులకు అమెరికా సప్తమ నౌకాదళం కాలూన నౌకలు రానివ్వవచ్చు కూడదా అని ప్రభుత్వం ఒక ప్రత్యేక దర్శ సాగిస్తూ ఉండగానే, పాకిస్తాన్‌లోని ఆఫ్రో-ఏషియా సుహృద్భావ సంఘం నిన్న కరాచీలో సమావేశమై, అమెరికా సప్తమ నౌకా దళాన్ని హిందూ మహాసముద్రంలోకి పంపి దటాన్ని వ్యతిరేకిస్తూ జనవరి 31 వ తేదీన నిరసన దినం జరపాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

తమ తమ ఓడ రేవులలో కొన్నింటికి సుహృద్భావ రాకలకు అనుమతించాలని అమెరికా ప్రభుత్వం, భారత, పాకిస్తాన్ ప్రభుత్వాలను గతకనిపార్లమెంటు సభ్యులు కోరినట్లు డాన్ పత్రిక వాషింగ్‌టన్ విలేకరి గ్రాహ్యన్నాడు.

ఈ దశలో విమాన వాహకనౌక, రెండు డిస్ట్రాయర్లు, ఒక టాంకరు పాకిస్తాన్‌లోని చిటగాంగ్, కరాచీ ఓడరేవులకు, భారతదేశంలోని విశాఖపట్నం ఓడరేవుకు రావటానికి అనుమతికి ప్రయత్నించవచ్చునని కూడా ఆ విలేకరి తెలియజేశారు.

విశాలాంధ్ర

ఫ్రాంసు-చైనాల మధ్య దౌత్యసంబంధాలు

చైనా ప్రజా రిపబ్లిక్ ఫ్రెంచి రిపబ్లిక్ ప్రభుత్వాలు పరస్పరం దౌత్య సంబంధాలను ఏర్పరచుకునేందుకు అంగీకరించినట్లుగా ఉభయ దేశాల రాజధానులనుండి అధికార ప్రకటన వెలువడింది. పదునాలుగు సంవత్సరాలనుంచి చైనా భూమిపై ప్రజారిపబ్లిక్ పరిపాలన సాగుతున్నదన్న సంగతి ప్రపంచ మంతటికి తెలిసిన పరమసత్యం. కాబట్టి ఆ దృష్టితో చూచినప్పుడు చైనా ప్రభుత్వాన్ని ఫ్రెంచి అధ్యక్షుడు జనరల్ డిగాల్ గుర్తించడంలో విశేషమేమీ లేదనిపించుతుంది. కాని రెండవ ప్రపంచ యుద్ధానంతరం అంతర్జాతీయ రాజకీయాలలో సాగుతూవచ్చిన సామ్రాజ్యవాదుల తన్నాగాలను దృష్టిలో పుంచుకొని పరిశీలించినపుడు ఇది అత్యంత ప్రముఖ ఘటనగానే ద్యోతక మవుతుంది.

యుద్ధానంతరం సోషలిస్టుదేశాలకు తక్కిన ప్రపంచ మంతటినుండి వేరుచేయాలని అమెరికా అధ్యర్థాన సామ్రాజ్యవాదులంతా కలసి తీవ్రంగా కృషిచేస్తూవచ్చారు. సోషలిస్టు ప్రపంచంచుట్టూ రాజకీయ సైనిక వలయం నిర్మించాలనే దృష్టితోనే ఉత్తర అట్లాంటిక్, ఆగ్నేయాసియా, బాగ్దాద్ కూటములను అమెరికన్ సామ్రాజ్యవాదులు నిర్మించారు. చైనా ప్రజారిపబ్లిక్ సంస్థాపనానంతరం అమెరికా ప్రభుత్వం తన సప్తమ నౌకాదళాన్ని ప్రయోగించి, ఫార్మోజాలో తమ కాపేదారు జంగ్-కైషేక్ ముఠాను రక్షించేందుకు, చైనా ప్రజా ప్రభుత్వానికి ఆర్థిక దిగ్బంధం నిర్మించేందుకు సర్వవిధాలా ప్రయత్నించింది.

ఐతే "ఇల్లలుకగానే పండుగ కాదన్నట్లుగా" ఆ చరణలో సామ్రాజ్యవాదుల దురాశకు ఫలించలేదు. గతంలో సామ్రాజ్యవాదుల వలస బానిసత్వం క్రింద వున్న ఆసియా, ఆఫ్రికా దేశాల ప్రజలు జాతీయ విముక్తి పోరాటాలలో ఉజ్వల విజయం సాధించారు. అనేక దేశాలలో స్వతంత్రమైన జాతీయ ప్రజాతంత్ర ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఈ విధంగా పలన విధానం పటాపంచలవడంతో సామ్రాజ్యవాదుల కూటమి పన్నాగాలు భగ్నం కాజొచ్చాయి.

సోషలిస్టు ప్రపంచం చుట్టూ నిర్మించాలనుకున్నవిషచక్రం పీటలు కారింది. జాతీయ విముక్తిని సాధించిన కొత్త స్వతంత్ర దేశాలు తమ అభివృద్ధికొరకు సోషలిస్టు దేశాలతో వ్యాపారం పెంచుకోవడం మొదలైంది. ఇటీవల ఫ్రాన్సు, చైనా అధికార ప్రకటనలో ఆ ప్రవక్తిలేదు. తైవాన్ గుర్తింపుతో సంబంధంతేతుందానే ఉభయ దేశాలు దౌత్య సంబంధాలు ఏర్పరచుకొంటాయని భావించవలసి వస్తుంది. ఇదే నిజమైతే బ్రిటను, కెనడా వగైరా ఇతర దేశాలు కూడ చైనా ప్రజా రిపబ్లిక్‌తో కొంత కాలంలోనే దౌత్యసంబంధాలు ఏర్పరుచుకోవచ్చు. తద్వారా అమెరికా గగ్గోలును, తొంటి చెయ్యిని తెక్కచేయకుండా ఐక్యరాజ్యసమితిలోనూ, భద్రతా సమితిలోను చైనా ప్రజా రిపబ్లిక్ తనకు అర్హమైన స్థానాన్ని త్వరలోనే పొందగలదని ఆశించవచ్చు.

ఐరాసలో సభ్యురాలై చైనా ప్రజారిపబ్లిక్ ప్రపంచ రాజకీయాల్లో పాల్గొనడం భారతీయులందరం ఆహ్వానించుతాం. ఇతర ప్రపంచాన్నుండి వేరుపడినందునే సరిహద్దుపై దాడి లాంటి దుందుడుకు చర్యకు పాల్పడి, చైనా ప్రజారిపబ్లిక్ ప్రభుత్వం భారత ప్రజల మైత్రినికోల్పోయింది. ఆ చీకటి రోజులు గతించి పోయాయనీ, అనేక శతాబ్దాలుగా చైనా-భారతప్రజలమధ్య నిరంతరంగా వస్తున్న స్నేహ సంబంధాలు పున ఉద్ధరించబడతాయని ఆశించుదాం.

'సదుద్దేశాల ప్రకటనకన్నా ఆచరణ ప్రధానం'

ఈవిషయం కాంగ్రెస్ గుర్తించాలని బొంబాయి సభలో శ్రీ కృష్ణమీనన్ ప్రకటన

సోషలిజం లేకుండా ప్రజాసామ్యం మనలేదని ఉద్ఘాటన

బొంబాయి, జనవరి 27

సోషలిజం లేకుండా ప్రజాస్వామ్యం మనలేదనీ, కాంగ్రెసు ఎన్ని సదుద్దేశాలు ప్రకటించి నప్పటికి అవి ఆచరణలో పెట్టనపుడు అంతకంటే మించిన హాని మరొకటిలేదని కాంగ్రెసు గుర్తించాలని రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ఇక్కడ జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ శ్రీ కృష్ణమీనన్ హెచ్చరించారు.

జూహుబీచ్‌లో జరిగిన సభలో శ్రీ కృష్ణమీనన్ ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యంతో సోషలిజం పోసగగలదా అనేది ప్రశ్నకాదని, పెట్టుబడిదారీవిధానం, ప్రజాస్వామ్యం కలసి జీవించగలవా అనేది నేటి ప్రశ్నని ఆయన అన్నారు. ఆయన తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు. "సోషలిజం లేకుండా ప్రజాస్వామ్యం ఉండలేదు. ఎందుచేతనంటే స్వేచ్ఛలోని ప్రధానాంశం సమానత్వమే. సమానత్వానికై ఉద్యమం ఉన్నచోటే వ్యక్తిస్వేచ్ఛ వికాసం పొందగలదు.

"భారతదేశంలో సోషలిజంవిశా మరో పరిస్థితులలో ప్రజాస్వామ్యం జీవించలేదు. ప్రజల ఐక్యతవల్ల దేశంలోని ప్రజాస్వామిక సంస్థలు పటిష్టమైనపుడే దేశంలోపేరంగా ఉండగలదు. అయితే ప్రజలలో సమానత్వభావం లేకుండా ఐక్యత సాధించబడదు. సమానత్వానికి మరో రూపే సోషలిజం.

'ఆవడి సమావేశంలోను, తువశేశ్వర్ మహాసభలోను కాంగ్రెసుపార్టీ, దేశంలో సోషలిజం నిర్మించాలని, విదేశాలతో పరస్పరం సంబంధాలు ఏర్పరచుకొని ప్రపంచంలో శాంతిని నెలకొల్పాలని ప్రకటించింది. ప్రపంచంలో పెద్ద సోషలిస్టుపార్టీగా కాంగ్రెసుపార్టీ రూపొందింది. ఐతే ఆచరణలో పెట్టలేని సదుద్దేశాలు ప్రకటించడంకంటే మరో ప్రమాదం లేదని కాంగ్రెసుగుర్తించాలి. దారిద్ర్యపరిస్థితులలో సోషలిజాన్ని పాదించలేమని చెప్పటం సరియైనది కాదు. సోషలిజమంటే దారిద్ర్యాన్ని పంచుకోటంకాదు. దారిద్ర్యాన్ని నిర్మూలించి, దాని స్థానంలోనే సంపద సమృద్ధిగాగల ఆర్థికవిధానం సృష్టించడమే సోషలిజంలక్ష్యం. అదే సోషలిజం. సోషలిజం బోధించేదల్లా కొంతమంది అపరిమిత సంపదలోను మిగిలినవారు దారిద్ర్యంతోను ఉండరాదనే.

కొద్దిమంది చేతుల్లో ఆర్థికశక్తి కేంద్రీకరణ లాంటి అవరోధాలు తొలగించి యావత్ దేశ ఋణవిధానాన్ని సమాజ యాజమాన్యం క్రిందకు తీసుకురావాలి."

"ఈవిధంగా నేను చెప్పుతున్నాను కనుక బ్యాంకుల జాతీయకరణ యోగ్యతా యోగ్యతల వివాదంలోకి దిగడంగా అర్థం చేసుకోరాదు అయితే జాతీ జీవితంలో బ్యాంకుల వ్యవస్థ భాగంగా ఉండాలనేదే నావాదం.

"దేశంలో అత్యధిక జనాభా తమ పై ఆధారపడటాన్ని తగ్గించడంలో బ్యాంకులు ప్రముఖపాత్ర వహించాలి. అయితే ప్రజలను గ్రామాలనుండి పట్టణాలకు తరలించడంవల్లగాని లేదా ప్యాక్టరీలను గ్రామాలకు తరలించటంవల్లగాని అది సాధింపబడదు. మనిషై ప్రజలు ఎక్కువగా ఆధారపడటాన్ని తగ్గించటానికి చేయవలసిందల్లా వ్యవసాయాన్ని బాగా లాభకరం చేయటమే. అంటే వ్యవసాయంమందు ప్రతిఫలం బాగా ముట్టాలి. అదికోత్పత్తి చేయటానికిగాను రైతుకు ప్రోత్సాహం లభించుటలేదు. పండించిన పంటను మంచిరేరంచేసి అమ్ముకునేందుకు అవకాశంలేకుండాపోయింది ఎందుచేతంటే రైతును ఋణం క్రుంగదీస్తూంది. బ్యాంకుల విధులలో ఒక భాగం మాత్రమే రైతులకు ఋణంగా అందుతుంది. ఇదికూడా రైతులకు ప్రత్యక్షంగా అందటంలేదు.

అభివృద్ధి అంటే తయారే కొంతమంది మనం కేవలం సిద్ధాంతం వల్లించేవారుగా తయారవరాదని చెప్పటం అదొక పాపంగా తయారయింది, వారికి నేను చెప్పేదల్లా సోషలిజం మనేది సిద్ధాంత సమస్య కాదని, జాతి మనుగడకు సంబంధించిన సమస్యని మాత్రమే. జాతి సమైక్యతతోనే జాతి వర్ధిల్లుతుంది. ఇప్పుడు జరుగుతున్న మతకలహాలన్నింటికి వెనుక ప్రజలలో ఆర్థిక పాంథిక అసహనాన్నాలవల్లకలిగిన వైరుధ్యాలు సంఘర్షణలు ఉన్నాయి. ఈ అగాధం పరిరక్షిత నిన్నృత మవటంతో హింసాయత కలహాలు విజృంభించడానికి తగ్గ సన్నిహితులు ఏర్పడ్డాయి. ఎన్ని త్యాగాలకైనా ఓర్చి వీటిని నిర్మూలించవలసిన బాధ్యత మనపై ఉందో అని శ్రీ కృష్ణమీనన్ అన్నారు.

జరిగింగసభకు అధ్యక్షత వహించిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నాయక్ మాట్లాడుతూ బ్యాంకుల జాతీయకరణకు తాను పూర్తిగా సుముఖుడనని, అటువంటి చర్యలను తీసుకోవలసిందిగా మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ తీర్మానించిందని కూడా ఆయన పేర్కొన్నారు.

బెంగాల్‌కు కేంద్ర మంత్రుల పయనం

కలకత్తా, జనవరి 27

కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారిలాల్‌నందా, ఆర్థికశాఖమంత్రి శ్రీ కృష్ణమాచారి, పునరావాస మంత్రి శ్రీ అన్నా బెంగాల్ మంత్రులను, కేంద్ర శాంతిసంఘ సభ్యులను రేపిక్కడ కలుసుకోవాలన్నారు. కేంద్రమంత్రులు వచ్చీరాగానే రాజభవన్‌లో ఈ సమావేశం జరుగుతుంది.

మతకలహాలవల్ల ఏర్పడిన సమస్యలను, వాటిని పరిష్కరించడానికి తగు మార్గాలను గురించి వీరు చర్చిస్తారు.

అనంతపురంజిల్లాలో మలేరియా నివారణ కార్యక్రమాలకు ఈ వారం ప్రారంభోత్సవం జరిగింది.

హిందీవ్యతిరేకతతో ఆత్మహననం

తిరుచి రైల్వే జంక్షన్ వద్ద యువకుని చర్య

మద్రాసు, జనవరి 27

శనివారం తెల్లవారిజాము 4 గంటలకు చిన్నసామి అనే 27 ఏళ్ళ యువకుడు తిరుచి రైల్వే జంక్షన్‌కు ఎదురుగా పెట్రోల్ మంటలలో ఆత్మహననం చేసుకొన్నాడు.

రెండుగాలన్ల పెట్రోలు ఒంటిపైన పోసుకొని అతడు అంటించుకొని ఆత్మహననం చేసుకొన్నాడు. ఆయన ద్రవిడ మున్నేత్ర కజగంవారని చెప్పబడుతూంది. వారి తీవ్ర ప్రతిక్రియలో ఆయనను హత్యచేయటం చేశారు. కాని కొద్ది సేపటిలోనే ఆయన మరణించాడు.

ఆయన సమీపంలోవున్న ఒక సంచిలో రెండు కాగితాలున్నాయనీ, వానిలో పోలీసులకు ఒకటనీ, దానిలో హిందీని దక్షిణాదివారిపై బలవంతంగా రుద్దుతున్నందుకు అసమ్మతిగా ఆత్మహననం చేసుకొంటున్నాననీ వ్రాసి వుందట.

ఇండొనీషియాలో కాంబోడియా ప్రధాని సిహనౌక్

జకార్తా, జనవరి 26

కాంబోడియా ప్రధాని ప్రిన్స్ సిహనౌక్ మనిలాలోంచి నే దిక్కుతోచి వచ్చారు. ఆయన ఇక్కడ మూడురోజులాగుతారు. మలేషియా తగాదాలో పక్షాత తటస్థేతుండుకు తాను చేస్తున్న పని విషయం అర్థంకోసం సుకర్నోకు చెప్పేటందుకు వచ్చినట్లు ఆయన అన్నారు.

అయితే తాను మధ్యవర్తిత్వం నెరపబోవడంలేదనీ. ఆ దేశాలు రెండూ "సోదర ఆసియా దేశాలుగా" తమ వివాదాన్ని తామే పరిష్కరించుకో గోరుతున్నానని ఆయన అన్నారు.

ప్రిన్స్ సిహనౌక్ మనిలాలో అర్థంతరు మకసాగరకో మాట్లాడారు. మకసాగర్ వచ్చేనెలో మలేషియా ప్రధాని టుంకూ అబ్దుల్ రహమాన్‌ను ప్నాంపెన్‌లో కలుసుకోవడానికి అంగీకరించాడట.

అది మూడు రాజ్యాల అగ్రనాయక సమావేశానికి నాంది కాగలదని భావించబడుతూంది.

గుంటూరు జనరల్ ఆసుపత్రి దుస్థితి

మందులు తరుపు, వైద్యుల నిర్లక్ష్యం, రోజురోజుకు క్షీణిస్తున్న సౌకర్యాలు

గుంటూరు, జనవరి 27

గుంటూరు జనరల్ ఆస్పత్రిలో ప్రజలకు వైద్య సౌకర్యాలు కలిగించటంలో అభివృద్ధి లేక పోగా ఉన్నసౌకర్యాలే రోజు రోజుకు క్షీణించి పోతున్నవి.

రోగుల విషయం, మందుల విషయం అట్లా వుంచినా, ఆరోగ్య ఆస్పత్రి పరిశుభ్రత విషయం తీసుకొన్నా దాని ఆవశ్యం కలి నుంచుతున్నది. రోగ పేషెంట్ వార్డులోను, వార్డులోను అపరిశుభ్రత తాండవించుతుంటుంది. మరుగుదొడ్లు చుట్టుపట్ల మలమూత్ర దుర్గంధం దుర్భరంగా వుంటుంది. మంత్రులు, పై అధికారులు ఆస్పత్రిని చూడటానికి వచ్చినపుడు మాత్రం పరిశుభ్రత విషయం జాగ్రత్తపడటం, మిగతా రోజులలో పరిశుభ్రత విషయం పట్టించుకొనకపోవటం పరిపాటి.

ప్రమాద వార్డులో రోగుల 105 పడకలు వుంటే యిప్పుడు వాటిని 75 కు తగ్గించారు. కాన్పులకు వచ్చేవారికి సరిపోను పడకలు లేవు. కాన్పులకు వచ్చేవారికి సరిపోను పడకలు లేవు. ఒక్కొక్క రాత్రికాన్పు కేసులు పదిరాకూడా వుంటవి, నైట్‌డ్యూటీలో వార్డుకు ఒక్కనర్సు మాత్రమే వుంటుంది. అందువల్ల ప్రసవించిన కేసుల అలనా పాలనా చూచేవారు వుండరు.

ఆస్పత్రి పైమరోపల నూతనంగా కెంటెంటు రాతడంలేదని, పైమరోపల డిపార్టుమెంటు అధికారే రానప్పుడు మిగతావారు పైమరోపల పనులు ఎలా చేస్తారు? అనడమా అని చేయటం ఆసాధ్యమని అంటున్నారు. రోజు బెడ్ పేషెంట్సుగావచ్చే నుమారు రెండువేల మంది రోగులను పరీక్షించి మందు లివ్వటంలో ఆదరా బాదరాగా వ్యవహరించుతున్నారు.

బెడ్ పేషెంటు వార్డుకు చీటీలు తీసుకొని వార్డుముందు వేచిగిన రోగులు కొత్తగా విదుదలైన సినీమాహాలు బుక్కింగ్ ముందు గుమికూడే జనాన్ని గుర్తుకు తెస్తుంటారు. ఆస్పత్రి వార్డు అలస్యంగా తెరచినందువల్ల పైమరోపల పరీక్ష చేయించుకొని మందు తెచ్చుకొనలేక మేమోనన్న ఆదుర్దాతో వారికొరకు తోసుకొని లోపలికి పోవటానికి ప్రయత్నించటంతో అక్కడ ఎటువంటి క్యూ కూడా పని చేయక పోవటం ఆ వత్తిడిలో బలహీనంగా వున్న రోగులు క్రింద పడిపోవటం తెచ్చుకొన్న మందు సీసాలు పగిలిపోవటం రోజూ ఇంతకంటే దృశ్యాలు పరిపాటే.

ఎంత సీరియస్ కేసైనా ఆస్పత్రిలో చేర్చుకొనటానికి కాళ్ళారం ప్రదర్శించడం, సోషల్ వారకు రమ్మని, శనివారం రమ్మని వారాలు తరబడి త్రిప్పటం. ఆస్పత్రిలో మందులాకోలేవనటం, ఇరుగుతుంటుంది. ఈ అవకతవకలేని రోగులు ఇతర వార్డులకు అవలంబించుతున్నారు.

అత్యవసర కేసుల విషయంలోకూడ ఆస్పత్రిలో నిర్లక్ష్యం తాండవించుతుంటుంది. ఈ విషయంలో డాక్టర్ల అలక్ష్యం తమింపరానిది. ఉదాహరణకు ప్రసూతి వ్యాపారస్తుడు వారి రెడ్డి నీకాపతిగారిని చిన్నకారు ప్రమాదంలో ప్రాణాపాయస్థితిలో ఆస్పత్రిలో చేర్చితే ఆయనకు కట్టుకట్టి ఇంజక్షనులు ఇవ్వటానికి సుప్రాముగుంటకుసైగా అంపశ్యంచేశారు. ఒకక్కక్క ఆయన నోటిలోంచి రక్తం క్రక్కుతుంటే, పీరు పట్టుమన్నుట, గుక్కలు ప్రాసుకుంటూ ఆయనకు వైద్యం చేయటానికి కాలయాపన చేశారు. తొమ్మిదకాల అరేడు చేశి నెర్వస్‌బ్రేక్ తేదట. ఏనో రక్షరు జ్యూట్స్ సమయానికి లేవట. చివరకు ఒక డాక్టర్ దగ్గిర్చి బయటనుండి నెర్వస్‌బ్రేక్ తెప్పించాల్సివచ్చిందట. చివరకు వారు మరణించారు. ఇక సాధారణ రోగులపట్ల డాక్టర్ల ప్రవర్తన ఎంత దారుణంగా వుంటుందో వూహించదని విషయం.

ఇక ఆస్పత్రి పరిపాలన ఎంత అధ్వాన్నంగా వుంటుందో తూడాలంటే రోగుల ప్రాబ్లమ్ బెడ్స్ 24 వుంటే యిపుడు 15 చేశారు. అక్కడ తట్టు కట్టటానికి సమయానికి బ్యాండేజి కూడ వుండదు.

జి. పి. బెడ్ పేషెంటు వార్డుకు బారానికి రెండువందల మంది రోగులు వస్తారు. వీరికి యిప్పటానికి కనీసం స్ట్రెప్టోమైసిన్ ఇంజక్షన్లు కావి, పి. ఎ. యస్. కావి వుండవు.

రోజు ఆస్పత్రికి బెడ్ పేషెంట్సుగా వచ్చే రోగులలో 3 వంతులమందికి ఇంజక్షనులు లేవు, మందులు లేవు అని చెప్పటం చీటీ వ్రాసియిస్తాము కొనితెచ్చుకొనండి, అనటం జరుగుతున్నది. ఎక్కడా దారిలేక ధర్మాసుపత్రికి వైద్యానికివచ్చిన రోగిని మందులు కొనితెచ్చుకోమంటే ఆ రోగుల స్థితేమిటో ఆలోచించాలి.

డాక్టర్లు రోగులను పరీక్ష చేయుటంలోకూడ పాశికత్వం ప్రదర్శించుతున్నారు. తన మనుషులుంటివద్ద దర్శించుకొని తంత్రప్రదర్శన రోగులను పరీక్షించి మందులివ్వటంలో ఆదరా బాదరాగా వ్యవహరించుతున్నారు.

ఇక ఆస్పత్రి పరిపాలన ఎంత అధ్వాన్నంగా వుంటుందో తూడాలంటే రోగుల ప్రాబ్లమ్ బెడ్స్ 24 వుంటే యిపుడు 15 చేశారు. అక్కడ తట్టు కట్టటానికి సమయానికి బ్యాండేజి కూడ వుండదు.

జి. పి. బెడ్ పేషెంటు వార్డుకు బారానికి రెండువందల మంది రోగులు వస్తారు. వీరికి యిప్పటానికి కనీసం స్ట్రెప్టోమైసిన్ ఇంజక్షన్లు కావి, పి. ఎ. యస్. కావి వుండవు.

రోజు ఆస్పత్రికి బెడ్ పేషెంట్సుగా వచ్చే రోగులలో 3 వంతులమందికి ఇంజక్షనులు లేవు, మందులు లేవు అని చెప్పటం చీటీ వ్రాసియిస్తాము కొనితెచ్చుకొనండి, అనటం జరుగుతున్నది. ఎక్కడా దారిలేక ధర్మాసుపత్రికి వైద్యానికివచ్చిన రోగిని మందులు కొనితెచ్చుకోమంటే ఆ రోగుల స్థితేమిటో ఆలోచించాలి.

డాక్టర్లు రోగులను పరీక్ష చేయుటంలోకూడ పాశికత్వం ప్రదర్శించుతున్నారు. తన మనుషులుంటివద్ద దర్శించుకొని తంత్రప్రదర్శన రోగులను పరీక్షించి మందులివ్వటంలో ఆదరా బాదరాగా వ్యవహరించుతున్నారు.

ఆస్పత్రిలో మందు పరీక్షచేసే అడ్మిషన్ చీటీలు వ్రాస్తారు. ఈ సందర్భంలో డాక్టరు రోగిని గుర్తుపట్టలేకపోయినా రోగి డాక్టరు దగ్గరకెళ్లి నేను తమకు ఐదుచీటీల దర్శించుకొన్నవాడిని అని రోగి చెప్పటానికి వెనుకాడినా డాక్టరుగారే నీవి తలనాప్పూ కాదా? అని ప్రశ్నించటం అప్పుడు ఆ రోగి నేను తలనాప్పి అని చెప్పి వెంటనే పరీక్ష చేయించుకొనటం జరుగుతుంది. ఆ పరీక్ష అయిన అంతవరకా మందు చెల్లింపని సాధారణరోగులు నిరీక్షించుతూ కూర్చొనవలసింది.

ఆపరేషన్ థియేటర్లో అక్సిజన్ సిలెండర్లు లేనందువల్ల ఆపరేషనులు వాయిదా పడుతుంటే జరిగిన సంఘటనలు కోకొల్లలు. సోడా లైమ్ ఐరైలోలాలనుండేలేదని తెలుస్తూంది.

కాన్సర్ ఎక్స్‌రే ప్లాంట్ తెరిచోయి దాదాపు నెలా పదిహేను రోజులైనా బాగుచేయించలేదట.

ఏజిల్ల వార్డులో చాలినంతమంది నర్సులు లేకు వారి అలనా పాలనా పటిగాలేదు.

దనుర్వాతం కేసులవార్డులో రోగులను తూడేనాదుకులేదు. జనరల్ వార్డులో పదిమంది పేషెంట్లకు ఒక నర్సుతుంటే స్పెషల్ వార్డులో 20 మంది పేషెంట్లకు ఎనిమిదిమంది నర్సులున్నారు, యిక ఆస్పత్రి పరిపాలనా విధానంలో అని పీకి ఆర్థిక పక్షపాతం రోజురోజుకు పెరిగి పోతున్నదంటున్నారు, అరకుకు అస్పత్రికి కాకలిసిన సామానులు కొనటానికికూడ ఆపీసులో లంకం యివ్వంచే పాద్యపడజాలి, ఇక్కడ ఆపీసరి వరాకాష్ఠ నందుకొన్నదని అంటున్నారు.

రోగుల ఆస్పత్రిలో ఆపరేషన్ యూనిట్లు 5 సెక్షన్లు ఉంటే యిప్పుడు వాటిని 3 లుగు సెక్షన్లుగా మార్చారు. కారణం అందు సెక్షనులుగా వుంటే తమ ఆజమాయిషిలోకొచ్చే మందాల సంఖ్య తగ్గిపోతుందట! నాలుగు సెక్షనులుగా మార్చితే తగ్గినపని మందాలు తమ వార్డు సెక్షనులో కలుపుకొనవచ్చునని తద్వారా యింటివద్ద తమను దర్శించుకొని ముడుపు చెల్లించుకోనేవారికి యింకా కొన్ని మందాలు అవసరంగా కేటాయించుకొనుటకు వీలుపడుతుందని, అందువల్ల యిలా నాలుగుసెక్షనులుగా చేశారని అంటున్నారు.

మృత్యువుతో పోరాటం సల్పుతున్న రోగుల పట్ల మానవత్వంతో హృదయ, జాలి చూపించవలసి డాక్టర్లు రోగులయెడ ప్రదర్శించే నిర్లక్ష్యభావం వలన రోగులకు మానవ్యమితం మరింత దిగజారిపోతున్నది.

ధర్మాసుపత్రిలోకూడ డబ్బు తేండే రోగం సయం చేయించుకొనటం అనాధ్యం అనే అభిప్రాయం, రోగంతోనే జీవితం సహజ అనే భయం రోగులలో ప్రబలుతున్నది.

దేశంలో అవినీతిని అరికట్టటానికి దృఢ సంకల్పం ప్రకటించుతున్న కేంద్ర మంత్రి వందాగాగ తమ అవినీతి నిరోధక ప్రచారాన్ని రోగుల ప్రాణాలతో ఆటలాడుతూ వారిపై ప్రయోగించి ప్రజలకు సరైన వైద్య సౌకర్యాలు కల్పించవలసినదిగా ప్రజల కోరుతున్నారు. (వి. వి.)

పి. యస్. పి. నాయకులు శ్రీ యస్. జి. గోరే అధ్యక్షతన నిన్న పూనాలో జరిగిన ఒక బహిరంగసభలో ఇటీవల తూప్పు పాకిస్తాన్‌లో జరిగిన హింసాకాండను ఖండిస్తూ తీర్మానించారు.

టాంగనీకా అధ్యక్షులు నైరేరే చైనా పర్యటన నమ కూడా రద్దు చేసినట్లు ఆ ప్రకటనలో తెలియజేశారు.

టా-ఎస్-రై యీ నెలలో టాంగనీకాలో పర్యటించవలసి ఉంది.

అయితే యీ పర్యటనల రద్దుకు కారణాలను ఆ ప్రకటనలో వివరించలేదు. కానీ టాంగనీకాలో గత వారంలో జరిగిన సైనిక తిరుగుబాటు కారణమై ఉండుండని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ పర్యటనలకు నిర్దిష్ట తేదీలను ఏమీ ప్రకటించలేదు.

రక్షణ విజ్ఞానశాస్త్ర సహాయం

ఎక్కువగా కావాలని శ్రీ రఘురామయ్య విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 27

అభివృద్ధి చెందిన కామన్‌వెల్తు దేశాలనుండి యితర దేశాలకి రక్షణకు చెందిన విజ్ఞానశాస్త్ర సహాయం ఎక్కువగా కావాలని రక్షణ పరిశోధన ఉత్పత్తి కార్యమంత్రి శ్రీ కె. రఘురామయ్యా నే దివ్యల చెప్పారు.

రెండు రోజులపాటు జరిగే కామన్‌వెల్తు రక్షణకు సంబంధించిన విజ్ఞాన శాస్త్ర సంస్థల సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ, రక్షణకు సంబంధించిన విజ్ఞాన శాస్త్రంలో కామన్‌వెల్తు దేశాలమధ్య సహకారం చాలా అవసరమని నొక్కి చెప్పారు.

కామన్‌వెల్తు దేశాలైన ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజీలాండ్, ఘనా, నైగీరియా దేశాలనుండి ప్రముఖ శాస్త్రవేత్తలు ఈ సమావేశానికి హాజరయ్యారు. రక్షణకు సంబంధించిన విజ్ఞాన శాస్త్రరంగంలో ఉమ్మడి ప్రయోజనాలకు సంబంధించిన సమస్యలను గురించి వీరు చర్చిస్తారు.

భారతదేశంపై చైనా దాడి చేసినప్పటి నుండి భారత ప్రభుత్వం రక్షణకు సంబంధించిన విజ్ఞానశాస్త్రంలో జాతీయ పరిశోధనకు ఎక్కువ ప్రాముఖ్యత యిస్తోందని శ్రీ రఘురామయ్య తెలియజేశారు.

న్యూఢిల్లీ, జనవరి 27

భారతదేశంలో ప్రస్తుతం పర్యటిస్తున్న లార్డ్ మౌంట్‌బాటన్ నేడు రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్‌ను కలుసుకున్నారు.

భారత విదేశాంగ అధికారులు, రక్షణ కార్యదర్శి కూడా సంభాషణలలో పాల్గొన్నారు.

నిజామాబాద్‌లో మతోన్మాద నినాదాలు

సగర కమ్యూనిస్టు కమిటీ ఖండన

నిజామాబాద్, జనవరి 22

ఇటీవల పురవీధులలో ఒక చిన్న హిందూ మహాసభ పూరేగింపు మతోన్మాద పూరితమయిన నినాదాల విన్యాసాన్ని 20వ శేదీన సమావేశం అయిన నిజామాబాద్ పట్టణ కమ్యూనిస్టు కమిటీ ఖండిస్తూ తీర్మానించింది. అటువంటి అసహ్యకరమైన పనులకు ప్రోత్సాహం, ఐక్యతతో జీవిస్తున్న నిజామాబాద్ ప్రజలు మనోదార్యాన్ని కోల్పోకుండా విశ్వసిస్తూ దైర్యకృతకోసమై ఇటువంటి వారిని, వుద్యమాలనూ తోడు దొరక్కుండా ఏకాకులను చేయాలని కమిటీ కోరింది.

అటు తర్వాత కమిటీ తరపున రాయదారి వర్గం డి. యస్. పి. ఏ కలుసుకొని మెమొరాండం ఇచ్చారు.

కమ్యూనిస్టు దేశాల ఆర్థిక సహకార సంస్థ

హవానా, జనవరి 26

కామెకాన్(కమ్యూనిస్టు ఆర్థిక సహకార సంస్థ) యొక్క విదేశ వాణిజ్య స్థాయిసంఘం జరిపిన మూడురోజుల సమావేశం నిన్నటితో ముగిసిందనీ ఆ సమావేశంలో వాణిజ్యంపై గురించి కొన్ని నిర్ణయాలు చేయబడినాయనీ సోవియట్ వార్తాసంస్థ టాస్ నేడు ప్రకటించింది.

పరస్పర ఆర్థిక సహాయంకోసం తూర్పు యూరపులోని కమ్యూనిస్టు రాజ్యాలు ఏర్పరచుకొన్నసంస్థకామెకాన్. బల్గేరియాకు కూడా దానిలో సభ్యత్వముంది. చైనా, ఉత్తర కొరియా, ఉత్తర వియత్నాం, మంగోలియాలు ప్రతినిధులు సమావేశానికి ప్రేక్షకులుగా వచ్చారు.

ఒక్కొక్కదేశం ప్రత్యేకంగా ఉత్పత్తి చేస్తున్న వస్తువులను ఒకరికొకరు సరఫరా చేసుకోవడంలో ఆ దేశాల విదేశీ వాణిజ్య వంపులు చేస్తున్న పనిని పూర్వాధికంగా వృద్ధి చేయడానికై సమావేశం నిర్ణయించింది.

రూబుళ్ళ మారకం శోధ్యాటులో వివిధ దేశాలు తమలో తాము ఇచ్చి పుచ్చుకోవడంకు సరిపడ్డ 1 శ శేదీ మంచి పరిపుష్టుకోసే దుండుకు కావలసిన పేర్పాట్లకు సమావేశం ఆమోదించింది.

గత ఆర్థాంబరలో 'కామెకాన్' వంద "అంతర్జాతీయ సహకారవ్యాపారం"ను ఏర్పాటు చేసింది. అందులో పేర్కొన్న దేశాలు ఇచ్చిపుచ్చుకోవలసిన మొత్తాలు రూబుళ్ళలోకి మార్చి కాతాలు నిర్వహించబడతాయి. కామెకాన్‌లో సభ్యత్వం గల దేశాలూ, లేని దేశాలుకూడ ఆ బ్యాంకులో కాతాలు పెట్టుకోవచ్చునని అనాయ ప్రకటించబడింది.

అప్రతిష్టపాలైన కాశ్మీర్ రాష్ట్ర పరిపాలన

న్యూఢిల్లీ, జనవరి 26

కాశ్మీర్‌రాష్ట్ర అంతరంగిక వ్యవహారాలపై గతవారం పదిరోజులుగా ఢిల్లీలో చాలా ముఖ్యమైన సమావేశాలు జరిగాయి. కాశ్మీర్ ముఖ్యప్రధాని శ్రీ బక్షీ గులాంమహ్మద్, ముఖ్యమంత్రి శ్రీ వంపుడ్డీన్, పదరెంటియాసన్ డాక్టర్ కరణ్‌సింగ్, యితర ముఖ్యులంతా ఢిల్లీలోవచ్చి కేంద్ర హోంమంత్రి శ్రీ నందాతో సుదీర్ఘమైన సంభాషణలు జరిపారు.

ఇటీవల ఆ రాష్ట్రంలో జరిగిన పరిణామాలు, బక్షీ చెప్పు చేతల్లో మెలగుతున్న శ్రీ వంపుడ్డీన్ మంత్రివర్గ అప్రవ్యవస్థ పరిస్థితి మొదలైన సమస్యలన్నీ యీ సమావేశం సందర్భంలో ప్రస్తావనకు వచ్చాయి.

ఈ రాష్ట్రం అంతరంగిక పరిస్థితుల గురించి కేంద్రానికి సమగ్రమైన అవగాహన కల్గింది.

అయితే, యీ పరిస్థితి గురించి విశిష్టమైన చర్యలు తీసుకోవడం విషయంలో కేంద్రం కొంత తటపటాయిస్తున్నట్లు కన్పిస్తోంది. అయినా యీ అస్థిరస్థితి చాలా రోజులు కొనసాగలేదనే భావించబడుతూంది.

కాశ్మీర్ రాష్ట్ర వ్యవహారాలలో అత్యంత కీలకమైన వ్యక్తిగా యింతవరకూ పరిగణించబడుతూ వుండిన శ్రీ బక్షీ పాత్ర క్రమేణా తగ్గిపోతూవుంది.

రాష్ట్ర రాజకీయాలలో శ్రీ జి. యం సాదిక్ తిరిగి ప్రముఖత్వం తీగా పైకివస్తున్నారని, ఆయన వర్గం ప్రతిష్ఠ యిటీవలిరోజులో బాగా పెంపొందింది. వీరు కాశ్మీర్ రాష్ట్రంలోని యీనాటి పరిపాలన పూర్తిగా అప్రతిష్ఠపాలైనదను

యూనివర్సిటీలలో ముఠా తత్వాలు

కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరి హెచ్చరిక

తిరువనంతపురం, జనవరి 27

దేశంలోని యించుమించు అన్ని యూనివర్సిటీలు నేడు ముఠా తత్వాలతో, బాహాటంగా తగవులాడుకుంటున్నాయనీ, ఇందుకు బాధ్యత అధ్యాపకులదేనని కేరళ గవర్నరు శ్రీ వి. వి. గిరి నేడిక్కడ అన్నారు.

"ప్రజాస్వామ్యంపిచ్చ" అనే అంశంపై అంబదులోజరిపిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ గిరి ఇంకా ఇలా అన్నారు:

"యూనివర్సిటీలు పూర్తి స్వపరిపాలనాధికారాన్ని కల్గివుండాలనే నేను కోరుకొంటాను. కాని బైటనుంచి వచ్చే వత్తిడులవలన అంతర్గతంగా ఉండే తగవులవలన ఈ స్వపరిపాలనను సంకుచిత మౌతుంది.

నేటి ఉన్నత విద్యాసీమలలో విద్యావేత్తలు, రాజకీయ వేత్తగా తయారై పోతున్న ఉపాధ్యాయుడు పనిని అన్నిదోట్ల చూస్తున్నాము. వారి కోరికలు, విజ్ఞాన పురోభివృద్ధి సాధించవలసిన వారు పరిపాలనాధికారానికి, పదవులకు ప్రాకులాడుతున్నారు. ఈ విధంగా జరిగే ప్రాకులాట వలన ముఠా వ్రయోజనాలు, అధికార వ్యామోహం తలెత్తుతున్నాయి. అందువేత యూనివర్సిటీలలో స్వపరిపాలన సక్రమంగా సాగాలంటే అది ఒకరు యిచ్చేది కాదు. యూనివర్సిటీలను నిష్కళంకితంగా ఉంచడంద్వారానే నిర్వహిస్తుంది. విద్య సీమలలో ఉండవలసిన నిర్మలమైన, మిత్రమైన వాతావరణం ఏర్పరచాలి. అప్పుడు స్వపరిపాలన ఒక హక్కుగా అవగాలి."

చైనాపై అమెరికా వైఖరిలో మార్పు లేదు

విదేశాంగశాఖ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 27

జరానలో ప్రజాచైనా సభ్యత్వానికి ఇప్పటికీ అమెరికా వ్యతిరేకమేనని అమెరికా విదేశాంగ శాఖ నేడు ప్రకటించింది. ప్రజాచైనా మరుగుపడ్డ ఫ్రాన్సు ప్రకటించిన కొద్దిసేపటికి ఈ ప్రకటన వెలువడింది.

విదేశాంగ ప్రతినిధి రిచర్డు ఎలిస్ ఇలా అన్నాడు: "జరానలో చైనా సభ్యత్వ విషయమై అమెరికా వైఖరిలో మార్పులేదు. గత సంవత్సరం అక్టోబరులో అమెరికా విధానం పూర్తిగా వివరించబడింది." అని ఆయన అన్నారు.

ఫ్రాన్సు తీసుకొన్న నిర్ణయం ఎందువేత విజ్ఞతతో కూడినది కాదని అమెరికా భావిస్తూందన్న ప్రశ్నకు ఆయన సమాధాన మిస్తూ అగ్నేయాసియాలోను, తదితర ప్రాంతాలలోను చైనా దురాక్రమణ, విచ్ఛిన్న కార్యాలకు పాల్పడుతూన్నదని, ఫ్రాన్సు తీసుకున్న నిర్ణయం మరింత తోడ్పడుతుందని అన్నారు.

ఫ్రాన్సు లాగానే కెనడా కూడ త్వరలో ప్రజా చైనాను గుర్తిస్తుందన్న వార్తలను నమ్మటానికి తగిన హేతువు కనపడుట లేదని ఆయన అన్నారు.

క్రుశ్చేవ్ ప్రతిపాదనకు నెహ్రూ హర్షం

ప్రాదేశిక వివాదాల పరిష్కారానికి ఒప్పందంపై

న్యూఢిల్లీ, జనవరి 25

ప్రాదేశిక తేదా సరిహద్దుకు సంబంధించిన వివాదాలను పరిష్కరించుకొనడంలో బలప్రయోగానికి పూనుకొనబోమని, అందుకు అంతర్జాతీయ ఒప్పందం జరగాలని సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ చేసిన ప్రతిపాదనకు ప్రధాని నెహ్రూ నేడిక్కడ హర్షం ప్రకటించారు.

సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ గత డిసెంబరు 31 న వ్రాసిన లేఖకు ప్రధాని నెహ్రూ జవాబిస్తూ, బలప్రయోగంద్వారా ఏ సమస్యకూడా పరిష్కారం కాకూడదని తాము సర్వదా భావిస్తున్నామని చెప్పాడు.

"భూభాగాలకు సంబంధించినవివాదాలుగాని సరిహద్దులకు సంబంధించిన సమస్యలనుగాని, పరిష్కరించుకొనే విషయంలో బలప్రయోగానికి స్వస్తి చెప్పడానికి అన్ని ప్రభుత్వాలు అంగీకరించాలి. ఇటీవల సంవత్సరాలలో బలప్రయోగంద్వారా మార్పుచేయబడిన సరిహద్దుల విషయంలో చారిత్రకంగా ఉన్న సరిహద్దులకు అట్టి సైన్యాలను ఉపసంహరించుకొనడానికి కూడా అన్ని ప్రభుత్వాలు అంగీకరించాలి" అన్నారు ప్రధాని నెహ్రూ.

ఈ సందర్భంగా ఒప్పందం గనుక జరిగినట్లయితే, ఉద్రిక్తతల సడలింపుకూ, అది దోహదం చేయగలదని, సాధారణ, సమగ్ర నిరాయుధీకరణకు సంబంధించి ఒప్పందం జరిగేందుకు అత్యంత అవశ్యకమైన అన్ని రాజ్యాల విశ్వాసం నెలకొనడానికి ఇది మరొక మెట్టు కాగలదని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధం, అంతరిక్షాన్ని సైనిక మండలం చేయడంవంటి సమస్యలపై జరిగిన ఒప్పందాల విషయంలో అగ్రరాజ్యాలు ఎలా ఫలప్రదమైన చర్చలు జరిపామో, అలాగే మీరు ప్రతిపాదించిన ఈ సమస్యపైకూడా అన్ని దేశాలకు అంగీకార యోగ్యమైన ఒకవుకాన్ని రూపొందించడానికి, అందుకు సంబంధించిన ప్రధాన అగ్రరాజ్యాలు ఉపయుక్తమైన చర్యలు ప్రారంభింపగలవని శ్రీ నెహ్రూ ఈ లేఖలో తన ఆశాభావం ప్రకటించారు.

కలకత్తా మెయిల్ 9 గంటలు ఆలస్యం

ఖర్గపూర్ వద్ద గూడ్సుబండి పట్టాలు తొలగినందున

విజయవాడ, జనవరి 27

కలకత్తా మండి మద్రాసువెళ్ళే మెయిల్ బండి విజయవాడకు తొమ్మిదిగంటలు ఆలస్యంగా వస్తోందని యిచ్చట రైల్వే అధికారిద్వారా తెలిసింది.

ఖర్గపూర్ వద్ద గూడ్సుబండి పట్టాలు తొలగినందున యీ ఆలస్యం జరిగిందని తెలుస్తోంది.

మామూలుగా మెయిల్ బండి విజయవాడకు రాత్రి 7-35 గంటలకు రావాల్సిఉంది. (వి.వి.)

పాక్ అవామీపార్టీ నాయకుని అరెస్టు

భద్రతా చట్టంక్రింద

ఢాకా, జనవరి 28

పాకిస్తాన్ నేషనల్ అవామీపార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి, గతంలో జాతీయ కాపన సభా సభ్యుడు ఎం. ఏ. సమద్ అనేఆయనను నిన్న యిక్కడ తూర్పు పాకిస్తాన్ భద్రతా చట్టంక్రింద పోలీసులు అరెస్టుచేశారు.

సైనిక విన్యాసం నుండి చైనా దౌత్య ప్రతినిధి నిష్క్రమణ

భారత్ రిపబ్లిక్ దినోత్సవాల్లో

న్యూఢిల్లీ, జనవరి 26

రిపబ్లిక్ దినోత్సవాలను పురస్కరించుకొని నేడిక్కడ జరిగిన సైనిక విన్యాసం సందర్భంగా రాష్ట్రపతి, ముగ్గురు సైనికాధికారులతో వరసమీపాన చక్రవర్తులు ప్రదానం చేస్తున్నందున నిరసనగా చైనా దౌత్యప్రతినిధి తన సహచరులతో సహా బయటికి వెళ్ళిపోయారు.

1962 లో చైనా దాడి సందర్భంగా ఈ అధికారులలో ఇద్దరు మరణించారు. లడఖ్, నేపా రంగాలలో ఈ అధికారులు ప్రదర్శించిన శౌర్య పాహసాలను ప్రశంసిస్తూ ప్రసంగించడానికి చైనా దౌత్య ప్రతినిధి దౌత్య సహచరులు ముఖ్యోద్యోగియైన శ్రీ యన్.శె. జెనర్జీ వద్దకు వెళ్ళి వారి అభ్యంతరం చెప్పారు.

శ్రీ జెనర్జీ ఆ అభ్యంతరాన్ని తోసిపుచ్చడంతో ఆ ఇరువురిమధ్య కొద్దిసేపు వాదం జరిగింది. అనంతరం చైనా దౌత్య ప్రతినిధి తన సహచరులతో కలసి విన్యాసం ముగిసి బయటికి వెళ్ళిపోయారు.

పైనికదళాలు కవాతు ప్రారంభించబోయే ముందు ఈ సంఘటన జరిగింది.

డి. ఎ. బోనస్, ఆందోళనా కమిటీ

న్యూఢిల్లీ, జనవరి 27

బొంబాయి ట్రేడ్ యూనియన్ మహాసభ నియమించిన డి. ఎ. బోనస్, జాతీయ ఆందోళన కమిటీ సమావేశం ఫిబ్రవరి 3, 4 తేదీలలో హైదరాబాద్‌లో జరుగుతుంది.

బొంబాయి కార్మిక మహాసభ రూపొందించిన 11 కోర్కెలం పాధనకై దేశవ్యాపిత సమ్మెకు తేదీని ఈ సమావేశం నిర్ణయిస్తుంది.

జనవరి 12, 13 తేదీలలో దేశ వ్యాప్తంగా కోర్కెల దినోత్సవాల కార్యక్రమాలను కూడా ఈ సమావేశం సమీక్షించి భవిష్యత్ నిర్ణయం తీసుకుంటుంది.

4వ ప్రణాళికకు రష్యా సహాయం

ఆర్థిక స్వాతంత్ర్యం పదిలపర్చుకోవడానికి ఉపయోగపడగలదని భావన

మాస్కో, జనవరి 27

భారతదేశపు నాల్గవ పంచవర్ష ప్రణాళికకు ఇంకా ఇతోధికంగా సహాయం అందించే విషయమై సోవియట్ ప్రభుత్వం అప్పుడే వివరాలు తయారు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలవారిద్వారా తెలుస్తున్నది.

సోవియట్ ప్రభుత్వంతన నాల్గవ పంచవర్ష ప్రణాళికా అర్థంలో భారతదేశ సహాయార్థం గణనీయమైన మొత్తాన్ని కేటాయించమన్నట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం అమలు జరుగుతున్న పంచవర్ష ప్రణాళికను రెండేళ్లలో సోవియట్ యూనియన్ పూర్తిచేయనున్నది.

తర్వాత చేపట్టే ప్రణాళికలో భారతదేశ సహాయార్థం గణనీయమైన మొత్తాలను కేటాయించ నున్నది.

మన ప్రణాళికకు సోవియట్ అందించే సహాయం మన భారీ పరిశ్రమల అభివృద్ధికి ప్రధానంగా ఉపయోగ పడతుంది. భారతదేశ ఆర్థిక స్వాతంత్ర్యం పదిలం కావడానికి ఇదే మార్గమని సోవియట్ వర్గాలు గుర్తిస్తున్నాయి.

సోవియట్ ఇప్పటివరకూ ఇచ్చిన ఆర్థిక సహాయం పబ్లిక్ రంగంలో కీలక పరిశ్రమల అభివృద్ధికి ఉపయోగ పడిందని ఈ వర్గాల వారంటున్నారు. ఉక్కు, భారీయంత్రపరికరాలు నూనె, జల - విద్యుత్, బొగ్గుగనులు త్రివిధకం యంత్రాలు సోవియట్ సహాయంతో భారతదేశంలో ఇప్పటికి నిర్మింపబడుతున్నాయి.

ఇనుము, ఉక్కు పరిశ్రమలలో 25 శాతం ఉత్పత్తి సోవియట్ సహాయంతో జరుగుతున్నది. నూనెశుద్ధి పరిశ్రమలలో 75 శాతం, విద్యుత్ ఉత్పత్తి 25 శాతం సోవియట్ సహాయంతో జరుగుతున్నది.

పబ్లిక్‌రంగంలో కీలకపరిశ్రమలను మరింత బలపరుచుకోవడానికి సోవియట్ సహాయం ఉపయోగపడుతున్నదని సోవియట్ వర్గాలవారంటున్నారు.

భారతదేశం స్వాతంత్ర్య సముపార్జన అనంతరం కొంత ఆర్థికాభివృద్ధిని సాధించిందనీ, ప్రస్తుత కాస్త్రీయ, పారిశ్రామికాభివృద్ధి స్థాయికి అనుగుణంగా ఆ దేశ పరిశ్రమలను అభివృద్ధి పరిస్తే, ఆర్థిక బడుగుతనం మండి, తక్కువ స్థాయి ఉత్పత్తినుండి బయట పడగలదని సోవియట్ ఆర్థికవేత్తలు అంటున్నారు. సోవియట్ యూనియన్, చెకోస్లోవేకియాల సహకారంతో రాంచి, దుర్గాపూర్‌లలో నిర్మించే ఇంజనీరింగ్ పనకాలు ఇందుకు ఉపయోగపడగలవని వారు భావిస్తున్నారు.

సోవియట్ యూనియన్‌లో భారతీయ వస్తువుల అమ్మకానికి కేంద్రాలు నెలకొల్పు కోవడానికి ఇతోధికావకాశం కల్పిస్తున్నది. మాస్కో, కీవ్, లెనిన్ గ్రాడ్, తాష్కంట్‌వంటి కేంద్రాలకో పాటు దేశం నాలుగుమూలల ప్రభుత్వ స్టోర్సులలో కూడా భారతీయ వస్తువుల అమ్మకానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

గత కొంత సంవత్సరాలుగా భారతదేశ వాణిజ్యం సోవియట్ యూనియన్, ఇతర సోషలిస్టు దేశాలతో బాగా పెరిగిన మొత్తం వాణిజ్యంతో పోల్చితే తక్కువగానే వుంది.

మామిడిపండ్ల రసానికి సోవియట్‌లో మంచి గిరాకీ వుంది. అలాగే నాగపూర్ "ఆరంజ్" పండ్లకి, "యాపిల్స్"కు మంచి గిరాకీ వుంది. అయినా భారతదేశం ఇతోధికంగా సవ్వడి చేయలేకపోతున్నది.

విచిత్రమేమంటే, సోవియట్‌తో వర్తకం చురుగ్గా పెరుగుతున్నాఅందుకు తగ్గట్లు నిల్వాలు పెరగటంలేదు. దీనివల్ల వనరుల త్వరగా అరగక, వివరాలు త్వరగా అందచేయలేక ఎవలేనినష్టం జరుగుతున్నది. అందువల్ల సోవియట్ యూనియన్‌లో భారత వస్తువుల అమ్మకాన్ని పెంచడానికి ఈ నిల్వంపని గణనీయంగా పెంచాల్సిన అవసరం వుంది.

అయూబ్-చౌ సంభాషణలు?

రావల్పిండి, జనవరి 27

వచ్చేమాసంలో చైనా ప్రధాని చౌ-ఎన్-లై పాకిస్తాన్ పర్యటనకు వచ్చినపుడు ఆయన అయూబ్‌ఖాన్‌తో రెండుసార్లు సంప్రతింపులు జరుపుకొనగల స్థానిక పత్రికలు నేడు ప్రకటించాయి.

చౌ-ఎన్-లై ఎప్పుడు వచ్చేది ఇంకా అధికారంగా నిర్ధారణ కాలేదు.

ప్రభుత్వ వ్యాపారంవల్ల ఎగుమతుల పెరుగుదల

శ్రీ మనూభాయిషా వివరణ

మద్రాసు, జనవరి 27

ప్రభుత్వ విదేశీ వ్యాపార సంస్థ వలన గత రెండు సంవత్సరాలలో మన ఎగుమతులు గణనీయంగా పెరిగాయని విదేశ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ మనూభాయి షా నేడిక్కడ అన్నారు.

భారత తోళ్ళ సంఘపు శ్రీ మనూభాయిషా ప్రారంభించుతూ ఎగుమతుల విషయంలో విశ్వ ప్రభుత్వరంగానికి, ప్రైవేటురంగానికి వైరుధ్యం ఏమీలేదని అన్నారు.

విదేశీవ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి సరకులు విరివిగా ఎగుమతికి కార్పొరేషన్లు ఉండటం చాలా అవసరమని ఆయన అన్నారు.

ఈ తోళ్ల విక్రయ ప్రదర్శనకు విదేశాల నుండి కూడా ప్రతినిధులు వచ్చారు.

ఫ్రాన్స్ చైనాల దౌత్య సంబంధాల స్థాపన

పారిస్, పెకింగ్‌లలో అధికార ప్రకటనలు

ప్రపంచశాంతికి దోహదకరం కాగలచర్య అని సోవియట్ ప్రభుత్వం హర్షం

పారిస్, జనవరి 27

ఫ్రాన్స్, చైనా ప్రభుత్వాలు పరస్పరం దౌత్యసంబంధాలు ఏర్పరచుకొంటున్నట్లు నేడు పారిస్‌లో అధికార ప్రకటన వెలువడింది. ఈ నిర్ణయాన్ని తెలుపుతూ పెకింగ్‌లో చైనా - ఫ్రాన్స్‌ల నయుక్త ప్రకటన ఒకటి వెలువడినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ రెండుదేశాలమధ్య దౌత్య సంబంధాలు తిరిగి ఏర్పడడం ప్రపంచశాంతిని బలపరచగల చర్య అని సోవియట్ హర్షం ప్రకటించింది.

పారిస్‌లో వెలువడిన అధికార ప్రకటనలో యిలా ఉంది:

"ఫ్రెంచి రిపబ్లిక్ ప్రభుత్వమూ, చైనా ప్రజా రిపబ్లిక్ ప్రభుత్వమూ ఉమ్మడి అంగీకారంతో దౌత్యసంబంధాలను ఏర్పరచుకోడానికి నిశ్చయించుకున్నాయి. మూడు మాసాల్లో పరస్పరం రాయబారులను నియమించడానికి అంగీకరించాయి.

ఫ్రాన్స్, చైనా ప్రభుత్వాలమధ్య దౌత్య సంబంధాలు 1949లో తెగిపోయాయి. తైవాన్ దీవిలోఉన్న చాంగ్-కై షేక్ కొమింటాంగ్ ముఠానే చైనా ప్రభుత్వంగా తక్కిన పశ్చిమ రాజ్యాలతోపాటు ఫ్రాన్స్ కూడా గుర్తిస్తూ వచ్చింది.

ఫ్రాన్స్, చైనా ప్రభుత్వాల మధ్య దౌత్య సంబంధాలు తిరిగి ఏర్పడగలవనే వార్తలు ఇప్పటికి రెండువారాలకు పైగా వెలువడుతున్నాయి.

1949 లో చైనాలో విప్లవంజయప్రదమయి, ప్రజా రిపబ్లిక్ ఏర్పడిన తరువాత, తైవాన్ మీదుగా తక్కిన చైనా భూభాగంమీద చాంగ్-కై షేక్ ప్రభుత్వానికి అధికారం లేకుండా పోయినప్పటికి, చైనాకు ప్రాతినిధ్యం వహిస్తున్నది 'ఆ 'ప్రభుత్వమే' అని అంటూ వచ్చిన ఒక కృత్రిమ వాదన, ఇప్పుడు ఫ్రాన్సు చైనాను గుర్తించడంతో అంత మపుతుందని ఫ్రెంచి రాజకీయవర్గాలవారు అంటున్నారు.

బ్రిటిష్ ప్రభుత్వంకూడా చైనా ప్రభుత్వాన్ని ఇదివరకే గుర్తించింది. కాని తైవాన్‌లోని కొమింటాంగ్ ముఠాతో సంబంధాలను తెంచుకోలేదు కాబట్టి బ్రిటన్‌తో దౌత్యసంబంధాలేర్పరచుకోడానికి చైనా ప్రభుత్వం నిరాకరించింది. ఇప్పటికి ఈ రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు లేవు.

నార్వే, హాలెండు (డచ్), డెన్మార్క్ ప్రభుత్వాలు కూడా చైనాను ఇలాగే గుర్తించాయి.

నలభై మ్మిది దేశాలకుపైగా ఇప్పుడు చైనాతో దౌత్య సంబంధాలు కలిగి ఉన్నాయి.

త్వరలోనే ఒక దౌత్యాధికారి పెకింగ్ వెళ్ళరని ఫ్రెంచి విదేశాంగశాఖవారు తెలిపారు. అతని పేరును తెలపలేదు.

అమెరికా వ్యాఖ్య

చైనా ప్రజారిపబ్లిక్ ప్రభుత్వంతో ఫ్రాన్సు దౌత్యసంబంధా లేర్పరచు కోవడం "దురదృష్టకరమైన చర్య" అని అమెరికా విదేశాంగశాఖ నేడు వ్యాఖ్యానించిందని వాషింగ్టన్ వార్త.

తాము ఇప్పటి తైవాన్‌లోని చాంగ్ ముఠానే బలపరుస్తామనికూడా విదేశాంగశాఖ తన ప్రకటనలో మరొకసారి నొక్కి చెప్పింది.

ఈ ప్రకటనలో ఇలా ఉంది:

"ఫ్రెంచిప్రభుత్వ నిర్ణయంపట్ల అమెరికా విచారం తెలుపుతుంది.

"ముఖ్యంగా చైనా అగ్నేయాసియాలోనూ, ఇతరత్రానూ దుర్రాక్రమణలనూ, విచ్ఛిన్నకర చర్యలనూ ప్రోత్సహిస్తూన్న ఈ సమయంలో ఇది దురదృష్టకరమని మే మెందుకు భావిస్తున్నామో ఫ్రెంచి ప్రభుత్వానికి చాలా సార్లు తెలియజేశాము."

బ్రిటన్ మౌనం

లండన్, జనవరి 27

చైనా, ఫ్రాన్స్ దేశాలమధ్య దౌత్య సంబంధా లేర్పరచడం గురించి ఎటువంటి వ్యాఖ్యానమూ చేయడానికి బ్రిటిష్ విదేశాంగశాఖ నిరాకరించింది.

ఇది ఫ్రెంచి ప్రభుత్వం నిర్ణయించుకోవలసిన విషయం. దీనిపై వ్యాఖ్యానించవలసిన పని మాది కాదు" అని బ్రిటిష్ విదేశాంగశాఖ కార్యాలయంలోని వారన్నారని లండన్ వార్త.

సోవియట్ హర్షం

చైనా-ఫ్రాన్స్ దేశాల మధ్య దౌత్యసంబంధాలు తిరిగి నెలకొనడం "ప్రపంచ శాంతిని పటిష్టం చేయగల చర్య" అని మాస్కోలో సోవియట్ విదేశాంగ శాఖ ప్రతినిధి హర్షం తెలిపారు.

చైనా, ఫ్రాన్స్, దేశాలమధ్య దౌత్య సంబంధా లేర్పరచుకోడానికి నిర్ణయం జరిగిందన్నవార్త సోవియట్‌లో చాల సంతృప్తి కలిగించిందని మాస్కోరేడియో తెలిపింది.

"చైనాను గుర్తించడంతో ఫ్రాన్స్, అంతర్జాతీయ పరిస్థితికి చెందిన సగ్గు సత్యాలపట్ల విజ్ఞతతో మాడిన వైఖరిని కనబరచిందా"ని మాస్కో రేడియో తెలిపింది.

"తక్కిన ప్రధాన అంతర్జాతీయ సమస్యల పట్ల కూడా ఫ్రాన్స్ ఇదే వైఖరి అవలంబించినట్లయితే ఎంతో సంతృప్తికరంగావుంటుంద"ని అన్నది.

మంచిచర్య అని యుగోస్లావియా

చైనాను ఫ్రాన్స్ గుర్తించడం "ఒక మంచి చర్యగా" కాబట్టి భావిస్తున్నామని యుగోస్లావియా ప్రభుత్వం తెలిపింది.

యుగోస్లావియా 1949 నుండి చైనా ప్రభుత్వాన్ని గుర్తిస్తున్నదనీ చైనా విదేశాంగ విధానంలో కొన్ని "మంచి లక్షణాలు" ఉన్నప్పటికీ అన్ని దేశాలూ చైనాను గుర్తించాలన్న సూత్రాన్ని మొదటినుండీ బలపరచిన్నదనీ ప్రభుత్వ ప్రతినిధి విలేకరులతో అన్నారు.

ఇజ్వెస్తియా హర్షం

మాస్కో, జనవరి 27

ప్రజాచైనాను గుర్తిస్తూ ఫ్రెంచి ప్రభుత్వం చేసిన నిర్ణయానికి సోవియట్ ప్రభుత్వ పత్రిక "ఇజ్వెస్తియా" నేటిరాత్రి తనహర్షాన్ని తెలియజేసింది.

"హేతుబద్ధమైన చర్య" అనే శీర్షికలో ఒక వ్యాసాన్ని 'ఇజ్వెస్తియా' మొదటి పేజీలో ప్రచురించింది.

ఫ్రెంచి ప్రభుత్వం ఇతర అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికికూడా యిటువంటి దృక్పథాన్ని అవలంబించినట్లయితే, ఫ్రాన్సు దేశమంతోబాటు ప్రపంచానికే మేలు కలుగుతుందని ఆ పత్రిక ప్రకటించింది.

ఫ్రెంచిప్రభుత్వ నిర్ణయం పశ్చిమ దేశాలలో ముఖ్యంగా, అమెరికా, పశ్చిమజర్మనీలలో అసంతృప్తిని కలిగించిందనికూడా ఆ పత్రిక వ్రాసింది.

ఫ్రెంచి ప్రభుత్వం నిర్ణయానికి సోవియట్ ప్రభుత్వం హర్షం ప్రకటించడానే నీరివార్తలు కూడా పశ్చిమదేశాలలో ప్రచారంచేశారనీ, చివరకు సోవియట్‌ప్రభుత్వం వ్యతిరేకిస్తుందనే దళకుకూడా పోయారనీ. యింతకంటే అవాస్తవిక విషయం మరొకటిలేదనీ, అన్నిదేశాల మధ్యసహకారం అభివృద్ధికావాలని సోవియట్ ప్రభుత్వం కోరుతున్న విషయం అందరికీ తెలిసిందేనని కూడా ఆ పత్రిక తెలియజేసింది.

ఇతర దేశాల్లో వ్యాఖ్యలు

చైనాను ఫ్రాన్స్ గుర్తించడం పట్ల పశ్చిమజర్మనీ ప్రభుత్వం ఆశ్చర్యమేమీ కనబరచలేదని దాస్ వార్త.

చైనాను ఫ్రాన్స్ గుర్తించడం "అగ్నేయాసియాలో సుస్థిరత నెలకొనడానికేదోహదం కలిగిస్తుంది కాబట్టి మేము అనందిస్తున్నాం" అని లావోస్ ప్రధాని పౌహన్న పౌమా అన్నారని వియాంటియానే వార్త.

చైనాను ఫ్రాన్స్ గుర్తించడం 'స్వేచ్ఛా దేశాల' వంమీభావానికి నష్టం కలిగించకూడదనే జపాను ఆశిస్తున్నదని టోకియోలో జపాన్ విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు. ఫ్రాన్స్ చర్యలవల్ల అంతర్జాతీయ పరిస్థితిలో కలిగే ప్రభావాన్ని జపాను జాగ్రత్తగా పరిశీలిస్తూందన్నాడు. చైనాదేశాన్ని పరిపాలిస్తున్నది చైనా ప్రజా రిపబ్లిక్ ప్రభుత్వమే అన్న వాస్తవాన్ని జపాను గుర్తిస్తున్నదనీ, అయినా చాంగ్ ముఠాతో పొత్తుకలిగి ఉండడమే జపాను ప్రజాభిప్రాయమని ఆ ఉద్యోగి అన్నాడు.

తైవాన్‌లోని చాంగ్‌ముఠాతో దౌత్యసంబంధాలను తెంచుకోకుండానే చైనాతో సంబంధాలను ఏర్పరచు కోవడంలో ఫ్రాన్స్ విజయపథం కాగలిగితే, మలేషియా కూడా ఈ విషయంలో ఫ్రాన్స్‌ను అనుసరిస్తుందని కౌలాలంపూర్‌లో మలేషియా విదేశాంగశాఖ ప్రతినిధి తెలిపాడు.

కెనడా అధికారులు ఏమీ వ్యాఖ్యానింపనిరాకరించారని అటావా వార్త.

బెల్జియం రాజధాని బ్రస్సెల్స్‌లో అధికార వర్గాలు ఏమీ వ్యాఖ్యానించలేదు కాని, రాజకీయ వర్గాలు, ముఖ్యంగా నెనేజు వర్గాలు హర్షం తెలిపాయి. బెల్జియం నెనేజ్ విదేశాంగ వ్యవహారాల కమిషన్, బెల్జియం ప్రభుత్వం చైనాను గుర్తించాలని ఇటీవల కోరింది.

ఫ్రెంచి ప్రభుత్వం చైనాను గుర్తించినందుకు పాకిస్తాన్ ప్రభుత్వం హర్షం తెలిపింది. దక్షిణాసియాలోనూ, అగ్నేయాసియాలోనూ శాంతిని పదిలపరచడానికి తోడ్పడగల చర్య ఇది అని పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారని కరాచీలో అధికార ప్రకటన వెలువడింది.

ఫ్రాన్సు అడుగుజాడలలో అమెరికా సడవదని డీన్ రస్క్ పెల్లడి

ఫ్రాన్సు అడుగుజాడలలో, చైనా ప్రభుత్వాన్ని అమెరికా ప్రభుత్వం గుర్తించదని అమెరికా ప్రభుత్వ కార్యదర్శి డీన్ రస్క్ జపాన్ ప్రభుత్వాధికారులతో చెప్పినట్లు టోక్యో వార్తాసంస్థ తెలియజేసింది.

చైనా ప్రభుత్వం శాంతియుత సహజీవన సూత్రాన్ని అంగీకరించడంలేదనీ, అంతిమంగా తన స్వంత విధానమే జయప్రదం అవుతుందని నమ్ముతోందని రస్క్ జపాన్ విదేశాంగశాఖాధికారులతో చెప్పినట్లుకూడా ఆ వార్తాసంస్థ తెలియజేసింది.

చైనా భావనతప్పనీ, దానిని సరిదిద్దవలసి ఉందనికూడా ఆయన చెప్పినట్లు ఆ వార్తాసంస్థ ప్రకటించింది.

కూర్పు, పశ్చిమ దేశాలమధ్య ఉన్న ఉద్రిక్తత సడలుతున్న, దోరణిలో ఉందనీ అయితే అంత ఆశావాదం పనికిరాదని రస్క్ తెలియజేసినట్లు జపాను అధికారవర్గాలు పేర్కొన్నాయి.

శాంతిమార్గంకోసం అమెరికా ప్రభుత్వం ప్రయత్నిస్తోందనీ, అయితే క్యూబా, బెర్లిన్, లావోస్ మొదలైన చోట్ల సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని కూడా రస్క్ చెప్పినట్లు తెలుస్తోంది. అయితే నిర్దాంత సహజీవన అవకాశం హఠాత్తు లేదని ఆయన ఎలుగెత్తి తెలియచేశాడు.

ఆసియా దేశాలతో స్నేహ సంబంధాలను ఏర్పాటు చేసుకోటానికి ప్రయత్నించమనీ, అంతర్జాతీయ ఆర్థిక ఒడంబడికలలో చేరకూడా పాల్గొనమనీ. బహుశా ప్రముఖపాత్ర వహించమని జపాన్ ప్రభుత్వాన్ని రస్క్ కోరినట్లు కూడా తెలుస్తోంది.

పాక్ కాందిశీకుల ప్రవేశానికి సంపూర్ణానుమతి

కలకత్తాలో ప్రముఖులవిజ్ఞప్తి

కలకత్తా, జనవరి 27

తూర్పు పాకిస్తాన్ నరిసాద్దులను దాటి భారతదేశంలో ప్రవేశించగోరే మైనారిటీ జాతీయులకు ఎటువంటి ఇబ్బందులను కలుగ చేయరాదని కలకత్తాలో పలువురు ప్రముఖులు హాజరయిన మహాసభ ప్రభుత్వానికి నేడు విజ్ఞప్తి చేసింది.

శ్రీ నెహ్రూతో పార్థ సారథి సంప్రదింపులు

న్యూఢిల్లీ, జనవరి 27

పాకిస్తాన్‌లోని భారత రాయబారి శ్రీ ఉ. పార్థసారథి ప్రధాని నెహ్రూను కలుసుకొని 30 నిమిషాలు సంప్రతింపులు జరిపారు. తరువాత ఆయన శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రిని కలుసుకున్నారు.

తూర్పు పాకిస్తాన్‌లోని అల్లర్లను గురించి ప్రాణ నష్టాలను గురించి వారికుపుకి శ్రీ పార్థ సారథి వివరించినట్టు తెలుస్తున్నది.

శ్రీ శాస్త్రితో రేపుకూడా శ్రీ సారథి చర్చలు జరుపుతారు.

పాకిస్తాన్ పరిస్థితులను గురించి విదేశాంగ శాఖ ఉన్నతాధికారులద్వారా శ్రీ శాస్త్రి ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు.

ఢాకా ప్రశాంతత

ఢాకా, జనవరి 27

ఢాకా, నారాయణ్‌గంజ్‌లలో నిన్న పరిస్థితులు ప్రశాంతంగా వున్నాయి.

అయినా ఈ వేళ ఉదయం 11 గంటల నుండి యీ సాయంత్రం 6 గంటలవరకూ కర్ఫ్యూ ఉంది.

అస్సాంలోకి కాందిశీకుల ప్రవాహం

ఇప్పటికి 20 వేలమంది రాక

షిల్లాంగ్, జనవరి 27

తూర్పు పాకిస్తాన్‌లో ఇటీవల చాటిల్లిన మతకల్లోలాలవల్ల మెమెన్ సింగ్, రంగాపూర్ జిల్లాల సరిహద్దులను దాటి 20 వేల మంది కాందిశీకులు ఇప్పటికి అస్సాంలో ప్రవేశించారు. రాష్ట్ర రాజధానికి తాకాగా అందిన సమాచారాన్ని బట్టి ఈ వివరాలు తెలిశాయి.

గారో కొండలలో కాందిశీకుల సమస్యలను గురించి చర్చించేందుకు కేంద్ర హోం మంత్రి నందాను కలుసుకోవడానికి అస్సామ్ ముఖ్యమంత్రి దాలిహా రేపు హఠాహఠాటిని కలకత్తాకు బయలుదేరుతున్నారు.

హైదరాబాద్‌లో డచ్చి తోలుబొమ్మల ప్రదర్శనం

హైదరాబాదు, జనవరి 27

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యాన గతరాత్రి యిచ్చట డచ్చి తోలుబొమ్మలాటగాళ్ళు రెండున్నర గంటలపాటు తోలుబొమ్మలాట ప్రదర్శించారు.

చాంగ్ ముఠా ఉత్కోషం

పారిస్, జనవరి 27

చైనాను ఫ్రాన్స్ గుర్తించినందుకుతైవాన్‌లోని చాంగ్ - కై షేక్‌ముఠా తన విరసనను ప్రకటించింది. అంతేగాని ఫ్రాన్స్‌తో తన దౌత్య సంబంధాలను తెంచుకోలేదు.

భారతదేశ శాంతియుత తటస్థవిదేశాంగవిధానం

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో సోవియట్ పత్రికల ప్రశంస

మాస్కో, జనవరి 27

ప్రధాని నెహ్రూ నాయకత్వాన అంతర్జాతీయంగా భారతదేశం ప్రతిష్ఠ పెరుగుతున్నదనీ, ఆర్థికంగా అభివృద్ధి అవుతున్నదనీ రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో సోవియట్ పత్రికలు ప్రశంసించాయి.

భారత, సోవియట్ దేశాలమధ్య దినదినం ప్రవర్ధమాన మవుతున్న స్నేహ సంబంధాలను గురించి సోవియట్ వ్యాఖ్యాతలు ప్రస్తావించి సోవియట్ యూనియన్ భారత

రేడియో

గురువారం, జనవరి 30
శక 1885 మాఘ 10

విజయవాడ
357.1 మీ (840 కిలోసై)

ఉదయం. 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆం. వా. 6-45 భక్తిరంజని ఆశ్రమ భజనావళి. 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె. వా. 7-15 చదువరంగం. 7-30 చావలి కృష్ణమూర్తి 8-00 ఆం వా. 8-15 దేశభక్తి గీతాలు 8-30 వేణువు, 9-00 సమాప్తి.

మధ్యాహ్నం 10-00 రన్నింగ్ కామెంటరీ, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 ప్రకటింపబడును; 12-20 లలిత సంగీతం 12-30 హైదరాబాద్ కృష్ణమూర్తి. 1-30 ఫిల్మ్ సంగీతం 1-40 హిం. వా. 1-50 తె. వా. 2.00 క్రికెట్ కామెంటరీ 2-25 సమాప్తి.

ప్రత్యేక ప్రసారం
3.00 క్రికెట్ కామెంటరీ. 4-40 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా. 6-15 నేటి విశేషం; 6-20 గ్రామస్థుల కార్యక్రమం; 7.00 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 హై. రిలే. 7-40 విరామసంగీతం. 7-45 మ. రిలే. 8-30 ధి. రిలే 8-40 లలితసంగీతం. 8-55 భక్తి తాళం 9-00 ఆం. వా. 9-15 ఆంగ్లమున. 9-25 లలితసంగీతం. 9-30 అఖిలభారత యాంత్రిక కార్యక్రమం. 10-00 సంగీత దూరకథలు నుండి పాటలు. 10-30 ఆం. వా. 10-35 సమాప్తి - జనగణమన.

హైదరాబాద్ - ఎ
405.4 మీ (740 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6-40 ఆం. వా. 6-45 వి. రిలే. 6-55 సూక్తిముక్తావళి 7-00 తె. వా 7-15 ఊ మా ఎ పాట; 7-20 సంగీతకథన (హిందీ). 7-30 లలితసంగీతం. 7-45 ఎన్. వి వసంతకోకిల. 8-00 ఆం. వా; 8-15 వి. వల. 8-30 వి. వల. 9-00 సమాప్తి.

మధ్యాహ్నం. 10-40 రన్నింగ్ కామెంటరీ. 11 40 వి. రిలే. 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్తికుతుకు. 1-00 శ్రీనుకు (ఉర్దూ). 1-30 లలితసంగీతం. 1-40 హిం. వా. 1-50 తె. వా. 2-00 హై. బి వల. 2-10 ఉ. వా. 2-20 హై. బి. వల. 2-30 సమాప్తి

3-00 క్రికెట్ కామెంటరీ. 3-50 సమాప్తి.
4-05 క్రికెట్ కామెంటరీ 4-40 సమాప్తి.
సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం వా. 6-15 ప్రస్తుతాంశం: 6-20 చమన్ ఎహల్ (ఉర్దూ). 7-00 తె వా. 7-15 మరాఠీ శ్రోతలకు. 7-30 హై. బి వల. 7.45 మ రిలే. 8-30 ధి. రిలే. 8-40 విరామసంగీతం. 8-45 ఓంకార్‌నాథ్; 8-55 ప్రస్తుతాంశం. 9-00 ఆం వా. 9 15 ఉ. వా. 9-30 వి రిలే. 10-10 వీణ. 10-00 ఆం. వా. 10-35 సమాప్తి - జనగణమన.

కడప
252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం
322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39 42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6.30 హై. ఎ. వల. 7.45 సమాప్తి.

8-00 హై. ఎ. వల; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 10-40 హై ఎ వల. 12-10 కదంబం. 12-30 హై. ఎ. వల. 1-00 క్లారినెట్. 1-30 హై. ఎ. వల. 2-00 క్లారినెట్ 2-30 సమాప్తి.

3-00 హై. ఎ. వల. 3-50 సమాప్తి.

4-05 హై. ఎ. వల. 4-40 సమాప్తి.

సాయంత్రం 6-00 హై ఎ. వల. 6-20 గ్రామస్థులకు. 7-00 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 ప్రసంగ సమస్యలు సర్వోదయ తత్వము (ప్రసంగము). 7-40 విరామసంగీతం. 7-45 హై. ఎ. వల. 8-45 యెంకిపాటలు. 8-55 హై. ఎ. వల. 9-15 ఆంగ్లమున; 9.25 విరామ సంగీతం. 9-30 హై. ఎ. వల. 10-35 సమాప్తి-జనగణమన.

మద్రాస్ - బి
211 3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 ఆం. వా, 6-45 మంగళ గానం; 7-00 తె. వా, 7-15 సంగీతమంజరి, 7-30 మ. ఎ. వల. 8-00 ఆం. వా, 8-15 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
41.90 మీ (7160 కిలోసై)

మధ్యాహ్నం 12-00 కార్మికుల కార్యక్రమం. 12-30 మ. ఎ వల. 1-00 కదంబం 1-30 ఆం. వా; 1-40 గీతమంజరి, 1-50 తె వా; 2-00 మధురగీతం. 2-10 మ. ఎ. వల. 2-40 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం, 6-00 ఆం. వా; 6-05 మద్రాస్ ఎ వల. 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం). 6-30 కార్యక్రమ వివరణ (తమిళం). 6-35 వయొలిన్. 7-00 తె. వా. 7-15 వీణ, క్లారినెట్. 7-30 రాజలక్ష్మి సంతానం.. 7-45 రాగం, తానం, పల్లవి 8-30 శ్రోతలు కోరిన పాటలు 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం. వా. 9-15 ఆంగ్లమున, 9-30 సర్వోదయ పరికల్పన (రూపకం, తెలుగు). 10-00 మ. ఎ. వల, 10-35 సమాప్తి - జనగణమన.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సుశాఖ-నెల్లూరు

పనిపేరు - పించా రిజర్వాయరుకు అడిషనల్ కలుజు నిర్మించుట. మాయచోటి తాలూకా, కడపజిల్లా.

సూపరింటెండింగు ఇంజనీయవారి ఆఫీసులో ది 14-2-64 వ తేదీన పైన పనికి తె. టు. ఫారములో సీల్డు టెండర్లు తీసికొనబడును.

టెండరు డాక్యుమెంట్లు ఖరీదు. రు 20-40

టెండరు డాక్యుమెంట్లు కోటంకు ఆఖరు తేది 4-2-64

టెండరు ధరావతురుసుము. రు 3400/-లు.

(సం) జె. రాజారావు
సూపరింటెండింగు ఇంజనీరు - నెల్లూరు.

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తి శాఖ
ఎగువ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము

ఈ క్రింద సూచింపబడిన పనికి సీలువేసిన టెండర్లు శ్రీ సూపరింటెండింగ్ యింజనీరు, సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము, సీలేరు, విశాఖజిల్లా వారికి 11-2-64 మధ్యాహ్నము 4-30 వరకు పంపవచ్చును.

క్రమ సంఖ్య	పనియొక్క పేరు	ఎస్టిమేటు మొత్తం	ధరావత్తు సొమ్ము	టెండరు ఖరీదు
		రు.	రు.	రు
1.	సిమెంటు విజయవాడ మాచర్ల నుండి సీలేరుకు లారీలలో చేరవేయ వలయును. (1-2-64 to 30-6-64)	4,06,000/-	10000	8.16

పై సూచింపబడిన పనులు సీలేరు ఆనకట్టవద్ద జరుగును. సదరు ఆనకట్ట విశాఖ జిల్లా సర్వేపల్లం రోడ్డు రైల్వే స్టేషను నుండి సుమారు 100 మైళ్లు కలదు.

టెండరు పెట్టదలచువారు పై సూచింపబడిన ధరావత్తు సొమ్ము శ్రీ సూపరింటెండింగు ఇంజనీయవారి పేరుతో జమకట్టవలయును. నిర్ణయింపబడిన టెండరుదారుడు టెండరు మొత్తంపై 5% సొమ్మునందు లోగడ కట్టిన ధరావత్తు సొమ్ము పోను మిగిలిన పైకము ఎగ్రిమెంటుకు పూర్వము కట్టవలెను.

"Revenue deposites to the credit of the Superintending Engineer Sileru Hydro Eletric Scheme Sileru"

ఏ టెండరుదారుడైనను GOMS. 3094 P.W D Dated 25-11-1957 ననుసరించి చీఫ్ ఇంజనీరు ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టువారి పేరుతో 50,000/-లు డిపాజిట్టు చేసినచో సదరు టెండరు ధరావత్తు క్రింద 1 శాతము మాత్రము కట్టిన చాలును

టెండరు పెట్టు ఖరీదు ప్రభుత్వ బ్యాంకులలోగాని ప్రభుత్వ ట్రెజరీలలోగాని, సబ్ ట్రెజరీలలోగాని ఈ క్రింది పేరుతో జమ కట్ట వలెను.

"P. W. III other remitances - receipts on account of Superintending Engineer Sileru Hydro Electric Scheme Sileru Visakhapatnam District.

టెండరు పెట్టు ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు. టెండరు పెట్టు 28-1-64 నుండి ఈ ఆఫీసులోనుండిగాని, విశాఖపట్టణము బ్రాంచి ఆఫీసునుండి గాని పొందవచ్చును.

ఏ ఇతర వివరములు తెలుసుకొనవలసినను యీ ఆఫీసుండి ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

Telegrams
SEELENGER CHINTAPALLI
SEELENGER VISAKHAPATNAM

(సం.) జె. ఎ. మర్రె,
సూపరింటెండింగు ఇంజనీరు, ఎగువసీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము

శంత్రాక్టర్లనుండి ముదరాలు వసూలు

మద్రాసు, జనవరి 27

సాంకేతికమైన లోపాలు ఉండటంవలన, అవకతవకలవలన కంట్రాక్టర్లనుండి రు. 1,73,592 ముదరా రాబట్టుకోవాలని కేంద్ర నిర్మాణం, గృహవసతి, పునరావాస మంత్రిత్వశాఖ నిర్ణయించింది. 1963 అక్టోబరు మూడు నెలల కాలానికి సంబంధించిన కాంట్రాక్టులను చీఫ్ టెక్నికల్ ఎగ్జామినర్ తనిఖీ చేయడంవలన ఈ లోపాలు బైటపడినాయి

రెండేండ్ల పి.యు.సి.కి కేరళ విద్యార్థుల వ్యతిరేకత

తిరువనంతపురం, జనవరి 27

వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రవేశపెట్టనున్న రెండు సంవత్సరాల పి. యు. సి. కోర్సుకు కేరళ విద్యార్థి ఫెడరేషన్ అధ్వర్యంలో మహాసభ తన వ్యతిరేకతను వ్యక్తపరుస్తూ తీర్మానించింది.

ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించేముందు అభ్యర్థులపై పోలీస్ పరిశీలన జరుపుతున్నందుకు మహాసభ ప్రభుత్వాన్ని ఖండించింది తన రాజకీయ ప్రత్యర్థులనుకున్న వారిని అణచివేయడానికి కేంద్ర ఉపయోగించుటం జరుగుతున్నదని విమర్శించింది

కుమారి రుక్మిణమ్మ అధ్యక్షుడుగా, శ్రీయులు కె రామచంద్రన్, విలిప్పు ఉపాధ్యక్షులుగా నూ, శ్రీ వి. థామస్ ప్రధాన కార్యదర్శిగా నూ, శ్రీ యు టు యన్, కృష్ణన్ నాయర్, హెచ్, రహమాన్, యస్. పి మమెట్టీగార్లు సహాయకార్యదర్శులుగానూ ఎన్నికయ్యారు.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, జనవరి 23

విజయవాడ రీజినల్ అసిస్టెంట్ మార్కెటింగ్ ఆఫీసర్ నేడు అందజేసిన ఉత్పత్తి దాటులనుండి కొనుగోలు చేయు టోకుధరలు, (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు. లేక 220½ పౌనులు.)

ధాన్యం
75 కి. గ్రా.

సంబర్లు:	విజయవాడ	రు. 40 00	30 00
,,	కాకినాడ	—	—
,,	చిత్తూరు	45 33	34 00
కొత్తవి అక్కుడ్లు	విజయవాడ	34 33	25 75
,,	తాడేపల్లిగూడెం	35 33	26 50
,,	కాకినాడ	37 33	28 00
,,	అముదాలవలస	38 00	28 50
పస్సుకృష్ణకాటుకలు:			
	తాడేపల్లిగూడెం	39 33	29 5
,,	సన్నాలు అముదాలవలస	39 66	29 500
మొలకొలుకులు	నెల్లూరు	38 82	29 12

మిల్లు బియ్యం

సంబర్లు:	విజయవాడ	రు. 84 00	
,,	కాకినాడ	72 34	
కొత్తవి అక్కుడ్లు	విజయవాడ	53 47	
,,	తాడేపల్లిగూడెం	56 08	
,,	కాకినాడ	60 28	
,,	అముదాలవలస	61 13	
పస్సుకృష్ణ కాటుకలు	తాడేపల్లిగూడెం	61 49	
సంబర్లు	చిత్తూరు	88 89	
సన్నాలు	అముదాలవలస	62 29	
మొలకొలుకులు	నెల్లూరు	81 50	

పేరుశనగ

కాయలు	విజయవాడ	67 00	
,,	సంద్యాల	66 25	
,,	ఆదోని	—	
,,	విజయనగరం	61 11	
పప్పు	విజయవాడ	96 25	
,,	సంద్యాల	91 25	
,,	ఆదోని	—	
,,	విజయనగరం	94 68	
మూసె	విజయవాడ	180 00	
,,	సంద్యాల	170 50	
,,	ఆదోని	—	
,,	విజయనగరం	186 66	

అపరాలు

కందులు:	విజయవాడ	రు. 57 00	
,,	గుంటూరు	58 00	
,,	అముదాలవలస	56 99	
మినుములు	విజయవాడ	66 00	
,,	గుంటూరు	67 00	
,,	అముదాలవలస	58 06	
పెసలు:	విజయవాడ	61 00	
,,	గుంటూరు	61 00	
,,	అముదాలవలస	55 01	
శనగలు:	విజయవాడ	58 86	

జొన్నలు

అనంతపురం:	తెల్లవి	40 00
సంద్యాల:	పచ్చవి	32 00

బెల్లం

అనకాపల్లి	మొదటిరకం	61 80
,,	మూడవరకం	52 22
చిత్తూరు	మొదటిరకం	74 09
,,	మూడవరకం	58 83

జీడిపప్పు

మోరి:	అమెరికన్‌రకం	రు. 614 00
,,	దేశవాళి	568 00
,,	బద్దలు	477 00
,,	ముక్కలు	386 00

మిర్చి

2జి	ఒకటవ రకం గుంటూరు	180 00
జి2	రెండు 2వ రకం ,,	162 00
జి2	చర్లరకం ,,	—

నెయ్యి

	ఎల్లారు	దేశవాళి
గుంటూరులో	520 00	530 00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	కొత్తవి	పాతవి
విజయవాడ	200 00	250 00
రాజమండ్రి:	175 00	230 00
పాలకొల్లు:	200 00	230 00

పసుపు

దుగ్గిరాలలో:	కొమ్ములు	రు. 146 00
,,	కాన్పూరు	100 50
,,	దుంపలు	139 00
కడపలో	కొమ్ములు	153 30
,,	దుంపలు	122 85

జనపనార

విజయవగరం:	మొదటిరకం	61 62
	రెండవరకం	58 26
	మూడవరకం	48 23
అముదాలవలస	మొదటిరకం	62 01
	రెండవరకం	59 33
	మూడవరకం	52 00

కర్నూలు జిల్లాలో బస్సుల జాతీయకరణానిల్పుదల

రిట్ పిటిషన్‌పై సుప్రీమ్ కోర్టు ఉత్తరువు

న్యూఢిల్లీ, జనవరి 28

కర్నూల్ జిల్లాలో ని 84 బస్సురూట్లను జాతీయం చెయడంకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన పథకాన్ని అక్రమమని సుప్రీమ్‌కోర్టు తీర్పిచ్చింది.

కర్నూల్ జిల్లాలో ఎడమటి భాగంలో బస్సు రూట్లు జాతీయకరణకు అభ్యంతరం చెబుతూ ఈ రూట్ల యజమానులు 11 మంది విడి విడిగా సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకొన్నారు.

వ్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన ఈ పథకాలు మోటారు వాహనాల చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా లేవని సుప్రీంకోర్టు చెప్పింది.

ఈ జాతీయకరణ పథకాలు రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ అభిప్రాయాలకు అనుగుణంగా రూపొందలేదనీ, 1962 జనవరి ఎన్నికలలో తమకూ, తమవారికీ ప్రత్యర్థులుగా వ్యవహరించిన వారిపై కక్షసాధించే వుద్దేశంలోనే, రాష్ట్ర ముఖ్యమంత్రి యీ పథకాలను అమలు చేయిస్తున్నారని యజమానులు వాదించారు.

దావాదారుల ఆరోపణను నిరాకరిస్తూ ముఖ్యమంత్రి అఫిడవిట్ దాఖలు చేయలేదని న్యాయమూర్తి శ్రీ యన్ రాజగోపాల్ అయ్యంగార్ తమ తీర్పులో చెప్పారు. అందువల్ల దావాదారులు ఆరోపణను ధృవీకరించారు, ముఖ్యమంత్రి అదేశం మేరకే, కార్పొరేషన్ యీ పథకాలను ఆమోదించినట్లు కన్పిస్తున్నదని గూడా ఆయన చెప్పారు.

కాగా ఈ పథకాలు మోటారు వాహనాల చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా లేవని ఆయన తీర్పులిచ్చారు.

పథకం విపరాలు

కర్నూల్‌జిల్లా పడమటి ప్రాంతంలో 64 బస్సురూట్లను జాతీయంచేసేటందుకు రాష్ట్ర ప్రభుత్వం 1962 నవంబరులో మూడు పథకాలను నిర్ణయించింది. వీటిని గెజెట్‌లో ప్రకటించారు. ఆ తదుపరి జనవరి 11 వ తేదీన రవాణాశాఖామంత్రి అభ్యంతరాలను విన్నారు. ఆయన పథకాలను ధృవీకరించారు.

మంత్రి చేసిన నిర్ణయాలపై యజమానులు వ్రదేశ్ హైకోర్టులో దావా వేశారు. హైకోర్టు వారి వాదనలను నిరాకరించింది.

అప్పైన వారు సుప్రీంకోర్టుకు అపీల్ చేశారు.

ఐ.యన్.టి.యు.సి. ఆఫీసు వద్ద 144 సెక్షను

ఇండోర్‌లో ఉభయ ముఠాల మధ్య ఘర్షణవల్ల

ఇండోర్, జనవరి 25

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో జెండా వందనం కార్యక్రమం విషయమై మధ్యప్రదేశ్ జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌లో రెండు గ్రూపులమధ్య ఘర్షణ జరిగి ఉద్రిక్త పరిస్థితి ఏర్పడిన ఫలితంగా ఆ కార్మికసంఘం. కేంద్ర కార్యాలయంచుట్టుపక్కల ఎక్కడా బహిరంగ సభలు, సమావేశాలు, ఊరేగింపులు జరవరాదని 144 వ సెక్షన్ జారీ చేయవలసి వచ్చింది.

మధ్యప్రదేశ్ ఐ. యన్. టి. యు. సి. లో ఉన్న ముఠా విభేదాలవల్ల తరచు ఫ్యాక్టరీల వద్ద ఘర్షణలు జరుగుతున్నందున ఆ ఫ్యాక్టరీల వద్ద 144 సెక్షన్ ఒక నెలరోజులుగా అమలు జరుగుతున్నది.

కేంద్ర కార్యాలయంవద్ద జెండావందన కార్యక్రమం ఏ ముఠా జరపాలనే విషయంలో ఈనేల రగడ ప్రారంభం అయినందున జిల్లా కలెక్టర్ 144 సెక్షన్ జారీచేశారు.

లండన్‌లో భుటో

లండన్, జనవరి 27

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి జె. ఏ. భుట్టో నేడు న్యూయార్క్ వెడుతూ ఇక్కడ ఆగారు.

తాను ప్రధాని డగ్లస్ హోమ్‌ను, డంకన్ శాండీస్‌ను కలుసుకుంటానని ఆయన విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ అన్నాడు.

రేపు మధ్యాహ్నం ఆయన న్యూయార్క్‌కు బయలుదేరుతారు.

"కాశ్మీర్ సమస్యపై మాకు కొన్ని అభిప్రాయాలున్నాయి. ఈ విషయంలో మా మిత్రులతో చర్చలు జరపాలని మేము మనుకుంటున్నాం" అన్నారు.

నేపాల్ వాణిజ్య ప్రతినిధివర్గం భారత్ రాక

న్యూఢిల్లీ, జనవరి 22

బయలుదు సభ్యులుగల నేపాల్ వాణిజ్య ప్రతినిధివర్గం నేటి సాయంత్రం న్యూఢిల్లీ వచ్చింది.

నేపాల్ - భారతదేశాలమధ్య గల వాణిజ్య విషయాలను గురించి భారత ప్రతినిధివర్గంతో వీరు చర్చలు జరుపుతారు.

1963 అక్టోబరులో ఒక సారి ఉభయ ప్రతినిధి వర్గాల మధ్య చర్చలు జరిగాయి.

పశ్చిమగోదావరిజిల్లా పోడూరు నేతాజీ బాల సంఘం ఆధ్వర్యాన నేతాజీ సుభాస్ చంద్రబోసు 67 జయంతి జరిగింది.

విధాన ప్రకటన
(1 వ పేజీ తరువాయి)

మంలో తామంకూడా భాగమనే విషయాన్ని విస్మరించరాదు సంఘానికి దూరంగా వుండలేమని గుర్తించాలి సమాజమంతయొక్క విశాల ప్రయోజనముకొరకు తాము పనిచేయాలి అప్పుడే తమ స్వంత అవసరాలనుగూడా తీర్చుకొనగలుగుతాయి.

ఆంధ్ర విద్యార్థి లోకము పైనవివరించబడిన ఉత్తమ సూత్రాల కనుగుణంగా జాతీయ ప్రయోజనాలకై ప్రజల అండన దృఢంగా నిలిచి వీరోచితంగా పోరాడింది. మనం యీ సందర్భములో నిజాయితీ వ్యతిరేకముగా హైదరాబాదు విద్యార్థులు జరిపిన పోరాటాన్ని, ఆంధ్రరాష్ట్రం కొరకు ఆంధ్ర విద్యార్థులు జరిపిన పోరాటాన్ని సగర్వంగా గుర్తుకు తెచ్చుకొన వచ్చు.

అటువంటి ఉజ్జ్వలమైన దేశభక్తి సాంప్రదాయాలు, విశాల భావాలు గల ఆంధ్ర విద్యార్థి లోకము ప్రత్యేకముగా తమ కోర్కెల కోసం మరోవైపు జాతీయాభ్యుదయానికి నటుతర పాత్ర నిర్వహింప గలదనటములో సందేహములేదు.

మన కార్యకలాపాలకు చక్కని మార్గాన్ని వేసుకొనేందుకు మనం యీనాటి యుగాన్ని చక్కగా అర్థము చేసుకోవాలి.

ప్రపంచం రెండు మూల సమస్యలను ప్రజల ముందుంచుతూ మహోన్నతమైన కాత్మీయ అభివృద్ధివైపు త్వరితంగా పురోగమించుతోంది. ప్రపంచములో శాంతి నెలకొనే టట్లయితే నేటి సాంకేతిక కాత్మీయాభివృద్ధితో మానవుడు భువిపైన స్వర్గాన్ని నిర్మించగలడు చేక యుద్ధమలో ప్రపంచ సర్వనాశనాన్ని సాధించగలడు. కనుక మన ముందున్న సమస్య స్పష్టం: విద్యార్థులు సర్వనాశనాన్ని కలిగించే యుద్ధ ఆలోచనకు ఎట్టి స్థితిలోకూడా ప్రోత్సాహం యివ్వలేరు. మనదేశము శాంతిని బాంధించే ప్రపంచ ప్రజలలోను ప్రత్యేకముగా సోవియట్ యూనియన్ తదితర శాంతికాముక దెశాలతోను కలసి అలీనతటస్థవిధానం ద్వారా ప్రపంచ శాంతి సాధనకు కృషి చేయటం మెంతైనా గర్వించ తగిన విషయం.

అలీన విధానానికి తోడ్పాటు

ఆంధ్ర విద్యార్థులు ప్రభుత్వముయొక్క యీ అలీన విధానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తారు. ఈ విధానాన్ని మార్చింప ప్రయత్నించేవారికి వ్యతిరేకముగా దృఢంగా నిలబడతారు. ప్రపంచ శాంతిపైనే దేశాభ్యుదయం, సౌఖ్యం, పారిశ్రామికీకరణ, ఆహారపరి పుందనేది విద్యార్థులకు తెలుసు. కనుక ప్రపంచ శాంతికొరకు మనం దృఢంగా పోరాడాలి. అందువేతనే మనం సంపూర్ణ నిరాయుధీకరణకు వుద్దేశించబడిన మాస్కోలో జరిగిన అణ్వస్త్ర పాటుల పరిశీల పాక్షిక ఒప్పందాన్ని పూర్తిగా బలపరుస్తున్నాం.

మనదేశం సోషలిజం లక్ష్యాన్ని ముందుంచుకొన్నది. అందరు సోషలిజాన్ని గురించే మాట్లాడు తున్నారు. తమ జీవిత సమస్యలను ప్రజాతంత్ర విద్యావిధానము, నిరుద్యోగసమస్య అన్నిటికీమించి సుబ్రపద జీవితం సోషలిజం ద్వారానే సాధ్యమనే విషయాన్ని విద్యార్థులు గుర్తించు తున్నారు.

అందరూ సోషలిజాన్ని గురించే మాట్లాడు తున్నప్పటికీ, సోషలిస్టు లక్ష్యం సపరిక్రమం కాకపోగా, సమాజంలో పేదరికం, హెచ్చు తగ్గులు పెరుగుతున్నాయి, ఇది జరగటానికి కారణం, కాంగ్రెస్ సోషలిజాన్ని గురించి మాట్లాడుతున్నప్పటికీ, ఆచరణలో పెట్టబడిదారీ విధానాన్నే నిర్మించుతున్నది. పెట్టుబడిదారీ విధానం అతరిసీ, పేదరికాన్ని, సాంఘిక వివక్షతను అన్యాయాన్ని తొలగించ లేదనేది స్పష్టం. కనుక సోషలిజం అంటే యేమిటో విద్యార్థులకు స్పష్టంగా తెలియ జేయాల్సిన అవసరం వుంది.

సోషలిజంయొక్క మూల సిద్ధాంతాన్ని ఆమోదించకుండా సోషలిజాన్ని నిర్మించటం అసాధ్యమైన విషయమని కూడా వారికి తెలియ జేయాలి. కనుక విద్యార్థి లోకాన్ని సోషలిజం వైపుకు సమీకరించేందుకు ఆంధ్రవిద్యార్థి ఫెడరేషన్ విద్యార్థులలో కాత్మీయ సోషలిజాన్ని గురించి ప్రచారము చేయాలి.

సోషలిజం యొక్క మూల సిద్ధాంతాన్ని గురించిన ప్రచారము ఒక్కటే విద్యార్థుల సోషలిస్టు నిర్మాణము కొరకు ముందుకొచ్చేందుకు సహాయపడదు. అయ్యున్నతమైన, సాంకేతిక కాత్మీయ దృక్పథము, మానవత్వం, సామాన్యప్రజలపై ప్రేమ, వారికొరకుత్యాగము, ఇటువంటి ఉన్నత విషయాలన్నీ విద్యార్థులను విద్యావంతులను చేయాలి. ఇవి జరిగాలంటే బూజుపట్టిన పాత విద్యావిధానము పోయి నవ్య విద్యావిధానము రావాలి. స్వాతంత్ర్యంపొంది 18 సంవత్సరాలైనా ఇంతవరకూ మనము విద్యావిధానములో తీవ్రమైన మార్పును సాధించడములో విఫలమయ్యాము. బ్రిటిషు వారిచే ప్రవేశపెట్టబడిన పాత వలస విద్యావిధానమే విశ్వవిద్యాలయములలో సాగుతోంది. జాతీయరీతి ఏకీ అభివృద్ధి చేయబడలేదు అందరూ ముఖ్యమైనదని భావించబడుతున్న పరీక్ష విధానములో సంస్కరణ జరగలేదు. జాతీయ ప్రణాళికలకు అనుగుణమైన విద్యావిధాన నిర్మాణం కాగితాలపైనేవుంది దాన్ని ఆచరణలోనికి తీసుకురావడానికి చాల తక్కువ కృషిమాత్రమే జరిగింది. దేశానికంతకు సరిపడే ప్రణాళికపైన, టెక్స్టు పుస్తకాలుగాని కామన్ సిలబస్ గాని లేవు. ప్రభుత్వము విద్యా విధానములో మూల సంస్కరణకు పూనుకొనకుండా పైపై మార్పులకు అనేక పరిశోధనలుగావించుతోంది.

విద్యారంగంలో సంక్షోభం

విద్యారంగంలో యీ సంక్షోభ పరిస్థితులు పేదరికము, అనారోగ్యము, అన్నిటికీ మించి నిరుద్యోగ భయము, విద్యార్థుల జీవితాలను అంధకార బంధురం చేస్తూ వారిలో నిరాశను కలిగించుతూ, వారు సులభముగా అభివృద్ధి నిరోధక భావాలకు లోనయ్యేట్లు చేస్తున్నాయి. ఆటలపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, లేని లోపం పరిస్థితులను మరింత విషమం చేస్తున్నాయి. అందుచేత విద్యావేత్తలు, విద్యావిధాన సంస్కరణకు పూనుకునే తక్షణ కర్తవ్యము మనపై బడింది. విద్య అనే ది విద్యార్థులకు సంబంధించినవిషయము మాత్రమే కాక జాతి యావత్తుకూ సంబంధించిన సమస్యగా దానిని దృఢపరచాల్సివుంది. అంతేకాదు. విద్యార్థులు జాతిశ్రేయస్సు సాధించేందుకు భాగస్వాము లవుతారనే విషయము తెలియజేయాల్సి వుంది. అందుచేత విద్యార్థి ఫెడరేషన్ విద్యాసంస్కరణలకు విద్యార్థుల శారీరక, సాంస్కృతిక, నైతికాభివృద్ధికి పనిజేయాలి.

మన దేశము అర్థికఇబ్బందులకు లోనైనాక సడబడమేకాదు, అర్థిక, సాంఘిక వెనుకబడినతనాన్ని అవకాశంగా తీసుకొని అభివృద్ధినిరోధక శక్తులు తలెత్తి కుల, మత, ప్రాంతీయ వేర్పాటు ధోరణులను పోషించి, మన తటస్థ, విదేశాంగ విధానాన్ని ఎదుర్కొంటున్నాయి. సామ్రాజ్యవాద దేశాలలో ముఖ్యంగా అమెరికాతో మిలటరీపొత్తును పెట్టుకొనే పాలసీని బహిరంగంగా ప్రకటించి ప్రచారం చేస్తున్నాయి. వారు ప్రణాళికలకు వ్యతిరేకము, స్వేచ్ఛావ్యాపార వ్యవహారాలకు పూర్తిఅనుకూలము.

ప్రభుత్వ విఫలతను, ప్రజల వెనుకబడ్డతనాన్ని అవకాశంగా తీసుకొని యీ శక్తులు బలాన్ని పుంజుకుంటున్నాయి. కాని విదారకరమైన విషయం వాళ్ళ ఆటలకు అండగా కొంత మంది విద్యార్థులను సమీకరింప గలగడము. వీరికి సామ్రాజ్యవాదుల అండదండలు పూర్తిగా వున్నాయి. అందుచేత యీ అభివృద్ధి నిరోధక శక్తులకు వారి భావాలకు వ్యతిరేకంగా, దేశ సమైక్యతకు, భాషైక్యతకు, సోషలిజం లక్ష్యం కొరకు విద్యార్థి ఫెడరేషన్ పోరాడాల్సివుంది.

ఈ విషయాలను దృష్టిలో పుంచుకొని విద్యార్థి ఫెడరేషన్ యీ దిగువ కార్యక్రమాన్ని విద్యార్థుల ముందుంచుతున్నది.

1 ప్రపంచ శాంతికై పని చేయండ, బలసవిధానానికి వ్యతిరేకంగా పోరాడడం.

2. మన దేశ తటస్థ విదేశాంగవిధానాన్ని రక్షించడము.

3. మన విదేశాంగ విధానాన్ని, ప్రణాళికలను రక్షించేందుకు, దేశైక్యతకు అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకముగా పోరాడడం.

4. విద్యా సంస్కరణలకై పాటుబడడము.

5. స్వయం సహాయ, సహాయ ఉద్యమాన్ని నిర్మించడము

ఈ విధానాలతో ఏకీభవించే వారితో విశాల ఐక్యరంగమును నిర్మించడము ద్వారానే యీ విధానాలను నెరవేర్చ గలుగుతాము. అటువంటి కార్యావరణ, ఐక్యత ప్రస్తుతము సాధ్యమని మనము గుర్తించి అందుకు పూనుకొనాలి. ఈ ఐక్య కార్యావరణను నిర్మించడముతోపాటు, కాలేజీ యూనియనులను ఐక్య కార్యావరణకు వేదికలుగా, తయారు చేయాలి. వారి రాష్ట్ర కేంద్రఫెడరేషనుల నిర్మాణానికై కృషిచేయాలి.

విద్యార్థి ఫెడరేషన్ ఈ కార్యకలాపాలను సాగించడంతోపాటు తన కార్యకర్తలను సోషలిజం లక్ష్యంస్థి విద్యావంతుల్ని, చేయాలి. వాడు విద్యార్థులలోఆ భావాలవ్యాప్తిచేసే వారిలో నిజమైన సోషలిస్టు భావాలను పురికొల్పేట్లుగా చేయా